teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## రెండు తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

మధ్యాహ్నం 3గం.ల వరకు జరిగిన నామినేషన్ల స్వీకరణ

రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాలకు 572 నామినేషన్లు దాఖలు




.. వివరాలు 2లో

ములుగు | సంపుటి : 02 | సంచిక : 353 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 26 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ׳5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# వాతావరణశాఖ ఉపశమనవార్త

దేశంలో ఎండవేడిమి, తీవ్ర వడగాలులతో అల్లాడుతున్న జనాలు

ఏప్రిల్ 26 నుంచి 28 వరకు వాయువ్య భారతదేశంలో వర్షాలు

ఏప్రిల్ 25 నుండి ఏప్రిల్ 29 వరకు తెలుగు రాష్ట్రాల్లో కుర్వనున్న వానలు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండవేడిమి, తీవ్ర వడగాల్పుల మధ్య జనాలు అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ ఒక ఉపశమనం వార్త చెప్పింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో వాతావరణ మార్పులు మారబోతున్నాయి. ఏప్రిల్ 26 నుంచి 28 వరకు వాయువ్య భారతదేశంలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ

మిగతా 2 లో



# యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్ర అనుమతుల సిఫారసుకు కేంద్రం నిర్ణయం

ఏడాదిన్నర తర్వాత ఫలించిన సుదీర్ఘ ప్రయత్నాలు

కృష్ణానదిని కలుషితం చేయమని హామీ

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి తాజా పర్యావరణ అనుమతులు జారీ చేయాలని సిఫారసు చేస్తూ కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నిపుణుల మదింపు కమిటీ నిర్ణయం తీసుకుంది.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): 50 శాతం విదేశీ బొగ్గు, మరో 50శాతం స్వదేశీ బొగ్గుతో కలిపి(బ్లెండ్ చేసి) విద్యుదుత్పత్తి జరిపే టెక్నాలజీ ఆధారంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మిస్తామని గతంలో జెన్‌కో ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనల ఆధారంగా 2017 జూలై 25న కేంద్రం ఈ ప్రాజెక్టుకు పర్యావరణ

మిగతా 2 లో



# రాష్ట్రంలో ఒకేరోజు ఏడుగురు విద్యార్థుల సూసైడ్

తెలంగాణలో సంచలనంగా మారిన విద్యార్థుల మరణాలు

తీవ్ర దుఃఖంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

పరీక్షల్లో ఫెయిల్ ఐతే చేయాల్సింది "సూసైడ్ కాదు" పదే పదే ప్రయత్నం

పిల్లల మరణం తల్లిదండ్రులకు తీరని శోకం

తొలి మెట్టుపై పట్టు.. భవిష్యత్ కు ఆయువు పట్టు

విద్యార్థుల పయనం సాదనే కానీ చావు కాదు



కొందరు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు భరించలేని విషాదాన్ని మిగిల్చే పనులను చేస్తున్నారు. కేవలం పరీక్షల్లో తప్పడం వల్ల భయపడిపోయి, ఇంట్లో వారు ఏమంటారో.. సమాజం ముందు ఎలా ఉండాలో.. అని తమజీవితాలకు మధ్యలోనే ముగింపు పలుకుతున్నారు. ఈ ఘటన ప్రస్తుతం తెలంగాణలో తీవ్ర కలకలంగా మారింది.



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ఇటీవల ఇంటర్ బోర్డు తెలంగాణ ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయన్ ఎగ్జామ్స్ ఫలితాలను విడుదల చేసింది. కాగా దీనిలో కొందరు విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగింది. దీంతో తీవ్ర

మిగతా 2 లో

# జేఈఈ మెయిన్‌లో సత్తాచాటిన తెలంగాణ విద్యార్థులు

జేఈఈ మెయిన్‌లో 100 పర్సంటైల్ ఫలితాల విడుదల

దేశవ్యాప్తంగా 56 మంది సాధిస్తే అందులో 15 మంది తెలంగాణోళ్లే



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా 56 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధిస్తే, అందులో అత్యధికంగా15 మంది తెలంగాణ స్టూడెంట్సే ఉన్నారు. జేఈఈ మెయిన్-2024 ఏప్రిల్‌సెషన్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) బుధవారం విడుదల చేసింది. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ jeemain.nta.ac.inలో అందుబాటులో ఉంచింది. ఈ ఫలితాలతోపాటు

మిగతా 2 లో



# నా రాజీనామా లేఖతో సిద్ధంగా ఉంటా

అమలు చేయకపోతే నీ రాజీనామా లేఖ గవర్నర్‌కు ఇస్తార

మరోసారి రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్) సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండాలన్నా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు హరీశ్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్థూపం దగ్గరకి నా రాజీనామా లేఖతో వస్తా నువ్వు

మిగతా 2 లో

# రాష్ట్రంలో బూతులను భాషగా మార్చిందే కేసీఆర్

రాజకీయాల్లో బూతులకు ఆద్యుడు అంటే కేసీఆరే

అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ది చెప్పినా దురహంకార భాషను వీడటంలేదు

కెసిఆర్ పై విమర్శాస్త్రాలు సంధించిన రాష్ట్ర మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బూతులను అధికారిక భాషగా మార్చిందే కేసీఆర్ అని మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం సీతక్క మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో బూతులకు ఆద్యుడు అంటే కేసీఆరే అన్నారు. అసెంబ్లీ

మిగతా 2 లో

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలకు నమ్మకం లేదు

హామీలపై విమర్శలు గుప్పించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీని ఒడగొట్టేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏకమయ్యాయని విమర్శించారు. దేశం మొత్తం ప్రధాని నరేంద్రమోడీ వైపు చూస్తోందని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు సాధించిన బీజేపీ అధికారంలోకి రాబోతోందని ఆయన



# బ్యారేజీలపై ప్రారంభమైన కమిషన్ విచారణ

జస్టిస్ చంద్ర గోష్ కమిషన్‌తో మంత్రి ఉత్తమ్ భేటీ

భేటీలో చంద్ర గోష్ కమిషన్‌కు కాళేశ్వరం అంశాల వెల్లడి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్) జస్టిస్ చంద్ర గోష్ కమిషన్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. గురువారం నుంచి బ్యారేజీలపై కమిషన్ విచారణ ప్రారంభమైంది. ఈ క్రమంలో మొదటిరోజు

మిగతా 2 లో

## వాతావరణ శాఖ ఉపశమన వార్త

**మొదటి పేజీ తరువాయి**

తెలిపింది. మరోవైపు ఈశాన్య భారతదేశంలో కూడా ఎండల బారీ నుండి ప్రజలు కూడా ఉపశమనం పొందనున్నారు. ఏప్రిల్ 27, 28 తేదీల్లో ఈశాన్య భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో బలమైన గాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. వాతావరణ శాఖ తాజా అంచనా ప్రకారం రాబోయే కొద్ది రోజుల పాటు తూర్పు, దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో తీవ్రమైన వేడిగాలులు ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 26, 27 తేదీల్లో జమ్మూకశ్మీర్, లడఖ్, పంజాబ్, హర్యానాలలో పలుచోట్ల వడగళ్ల వాన, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అదే సమయంలో, ఏప్రిల్ 27న బలమైన ఉరుములతో కూడిన హిమాచల్ ప్రదేశ్‌లో చాలా చోట్ల వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లోని చాలా చోట్ల ఒడిశాలోని కొన్ని చోట్ల హీట్ వేవ్ నుండి తీవ్రమైన హీట్ వేవ్ పరిస్థితులు ఉండవచ్చని ఐఎండి తన తాజా నవీకరణలో తెలిపింది. వాతావరణ శాఖ ప్రకారం ఏప్రిల్ 25 నుండి ఏప్రిల్ 29 వరకు తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్, జార౦ండ్, కొంకణ్, గోవా, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమ, తెలంగాణ, ఇంటీరియర్ కర్ణాటకలో హీట్ వేవ్ పరిస్థితులు ఉండే అవకాశం ఉంది. ఏప్రిల్ 26 నుండి 28 వరకు వాయువ్య భారతదేశం మరియు ఈశాన్య భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆ సమయంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

## నా రాజీనామా లేఖతో సిద్ధంగా ఉంటా

**మొదటి పేజీ తరువాయి**

వస్తావా.. అని హరీశ్‌రావు మరోసారి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన ర్యాలీలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. మెదక్ నుంచి రేవంత్ రెడ్డికి చాలెంజ్ వేస్తున్నా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అన్నాడు. శుక్రవారం ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్థూపం వద్దకు రాజీనామా లేఖతో వస్తున్నా, నువ్వు వస్తవా.. రా దమ్ముంటే అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానన్నది నిజమైతే, బాండ్ పేపర్ మీద రాసిచ్చిన గ్యారెంటీలు అమలు చేసే మాట నిజమైతే గన్ పార్క్ వద్దకు రా. రాజీనామా లేఖలను మేధావుల చేతుల్లో పెడుదాం. ఆగస్టు 15 లోగా రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే నా రాజీనామా లేఖను తీసుకెళ్లి స్పీకర్‌కు ఇస్తారు. ఒక వేళ అమలు చేయకపోతే నీ రాజీనామా లేఖ గవర్నర్‌కు ఇస్తారు. నువ్వు దానికి సిద్ధమా అని అడుగుతున్నా. దమ్ముంటే రా, మాట మీద నిలబడే వ్యక్తివి అయితేరా నువ్వు రాకపోతే తోక ముడిచినట్టే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల్ని మోసం చేసిండు. ఇక్కడి ఎమ్మెల్యే గురించి మీకు బాగా అర్థమైతన్నట్టుంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలి. కాంగ్రెస్ నాయకులకు అహంకారం నెత్తికెక్కింది గాల్లో మాట్లాడుతున్నారు. వారిని భూమి మీదకు తేవాలంటే వెంకట్రామిరెడ్డిని పార్లమెంట్‌కు పంపాలి. అప్పుడే వారికి సోయి వస్తుంది అని హరీశ్‌రావు తెలిపారు.

## జేఈఈ మెయిన్‌లో సత్తాచాటిన తెలంగాణ విద్యార్థులు

**మొదటి పేజీ తరువాయి**

జేఈఈ అడ్వాన్స్ కటాఫ్ మార్కులు, ఆలిండియా ర్యాంక్ హోల్డర్స్, రాష్ట్రాలవారీగా టాపర్ల వివరాలను వెల్లడించింది. ఈ ఏడాది జేఈఈ మెయిన్‌ను రెండు సెషన్ల (జనవరి, ఏప్రిల్)లో నిర్వహించింది. తాజాగా రెండో సెషన్‌ను ఏప్రిల్ 4 నుంచి 12వరకు నిర్వహించగా, సెషన్ -2 పరీక్షకు 12.57లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రెండు సెషన్లకు హాజరైన విద్యార్థులు సాధించిన మెరుగైన స్కోరును పరిగణనలోకి తీసుకొని ఎన్టీఏ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 2.5 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌కు ఎంపిక చేసింది.

15 మంది తెలంగాణోళ్లే

మొత్తం 56 మంది 100 పర్సంటైల్స్ స్కోర్(బీఈ/బీటెక్) సాధించగా ఇందులో 15 మంది తెలంగాణ విద్యార్థులే ఉన్నారు.

కటాఫ్స్ ఇవే

అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీకి సంబంధించి జేఈఈ (అడ్వాన్స్‌డ్) అర్హత స్కోరు గతేడాది 90.7 స్కోరు కాగా, ఈ ఏడాది 93.23కి పెరిగింది. అదేవిధంగా, ఇతర వెనుకబడిన తరగతులు-నాన్-క్రీమీ లేయర్ (%ఒదీజ-చీజూ%) కోసం గతేడాది కట్-ఆఫ్ 73.6 కాగా, ఈ సంవత్సరం 79.6 స్కోరుకు పెరిగింది. ఆర్థికంగా బలహీనమైన విభాగం (ఈడబ్ల్యూఎస్) విద్యార్థులకు ఇది 75.6 నుండి 81.3కి పెరిగింది. షెడ్యూల్ కులాల (ఎస్సి) అభ్యర్థులకు జేఈఈ (అడ్వాన్స్‌డ్) అర్హత స్కోరు 51.9 నుండి 60 వరకు పెరిగింది. అలాగే, షెడ్యూల్డ్ తెగ (ఎస్టి) అభ్యర్థులకు ఇది 37.23 నుండి 46.69కి పెరిగింది. 2022లో, అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీకి %జీజుజు%(అడ్వాన్స్‌డ్) కట్ ఆఫ్ 88.4, ఓబిసికి 67, ఈడబ్ల్యూఎస్ కి 63.1బీ ఎస్సీ అభ్యర్థులకు ఇది 43బీ మరియు ఎస్టి అభ్యర్థులకు ఇది 26.7గా ఉంది.

100 పర్సంటైల్స్‌లోని తెలంగాణ విద్యార్థులు

హుందేకర్ విదిత్, ముత్తవరపు అనూప్, వెంకట సాయితేజ, రెడ్డి అనిల్, రోహణ్ సాయి పబ్బ, శ్రీయశష్ మోహన్ కల్లూరి, కేశం చెన్నబసవారెడ్డి, ఎం. సాయి దివ్యతేజారెడ్డి, రిషి శేఖర్ శుక్లా, తవ్వ దినేశ్ రెడ్డి, గంగ శ్రేయష్, రితిష్ బాలాజీ, టి. జయదేవ్‌రెడ్డి, మాపూరు జశ్విత్, దొరిసాల శ్రీనివాసరెడ్డి.

## బ్యారేజీలపై ప్రారంభమైన కమిషన్ విచారణ

**మొదటి పేజీ తరువాయి**

కావడంతో కమిషన్‌ను మంత్రి ఉత్తమ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్ర గోష్ కమిషన్‌కు కాళేశ్వరం అంశాలను వివరించారు. వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని కమిషన్‌ను మంత్రి విజ్ఞప్తి చేశారు. కమిషన్ అడిగిన వివరాలు, కమీషన్‌కు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని కమిషన్‌కు ఉత్తమ్‌కుమార్ స్పష్టం చేశారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ

జస్టిస్ చంద్ర ఘోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ ఎంక్వయిరీకి చీఫ్‌గా జస్టిస్ చంద్ర ఘోష్ ఉన్నారన్నారు. మేడిగడ్డ నిజానిజాలు తేల్చడానికే ప్రభుత్వం కమిషన్లు వేసిందన్నారు. చంద్ర గోష్‌కు లీగల్ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన ఉందని తెలిపారు. కాళేశ్వరంపై జ్యుడీషియల్ విచారణ మొదలైందన్నారు. ఎన్డీఎస్ఏ నుంచి మరో నాలుగు తాత్కాలిక రిపోర్ట్ వస్తుందని చెప్పారు. మేడిగడ్డ అంశంపై ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆధారంగానే కార్యచరణ ఉంటుందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. కాగా గురువారం ఉదయం బిఆర్కే భవన్‌లో జస్టిస్ చంద్ర గోష్ కమిషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ పాటిల్, ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేంద్రరావు హాజరయ్యారు. మేడిగడ్డపై కమిషన్‌కు నోడేల్ టీం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. మేడిగడ్డకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను కమిషన్‌కు ప్రభుత్వం ఇవ్వనుంది.

## రాష్ట్రంలో బూతులను భాషగా మార్చిందే కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి**

ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా కూడా వారు దురహంకార భాషను వీడటం లేదని విమర్శించారు. ఇంకా అలాంటి భాషనే వాడుతున్నారని సీరియస్ అయ్యారు. టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాష్ట్రంలో ఎవరి ఫోన్ ట్యాపింగ్‌కు గురి కాలేదని కేసీఆర్ అన్నారు. ఒకరిద్దరి ఫోన్లు జరిగితే జరిగుండొచ్చు అని కేటీఆర్ మాట్లాడారని ఎద్దేవా చేశారు. త్వరలోనే ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన అందరి పేర్లు బయటకు వస్తాయి అని అన్నారు. అధికారం కోసం బీఆర్ఎస్ నేతలు ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు మరోసారి షాక్ తప్పదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతారని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఒక్క సీటైనా గెలుచుకునేందుకు బీఆర్ఎస్ నేతలు నానా తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తామని చెప్పగలిగే నియోజకవర్గం ఒక్కటి కూడా లేదంటే పరిస్థితి ఎలా తారుమారు అయ్యాయో చూసుకోవాలని హితవు పలికారు. అహంకారం పెరిగిన నేతలను ప్రజలు పక్కన పెట్టడం రాజకీయాల్లో కామన్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 సీట్లకు పైగా గెలుచుకోబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలకు నమ్మకం లేదు

**మొదటి పేజీ తరువాయి**

ధీమా వ్యక్తం చేశారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రుణమాఫీ అన్నారని, ఎన్నికల టైం చూసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్లు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు కావాల్సింది దేవుళ్లపై ఒట్లు కాదు బ్యాంకుల్లో పడున్న రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కేవలం 100 రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీపై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. సాధ్యం కాని హామీలతో అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు ఓట్లడిగే హక్కు లేదని కిషన్‌రెడ్డి అన్నారు.

# రాష్ట్రంలో ఒకేరోజు ఏడుగురు విద్యార్థులు సూసైడ్

**మొదటి పేజీ తరువాయి**

మనస్తాపంతో, కొందరు విద్యార్థులు సూసైడ్ కు పాల్పడ్డారు. ఒకేరోజులో ఏడుగురు స్టూడెంట్స్ చనిపోవడం ప్రస్తుతం తీవ్రసంచలనంగా మారింది. దీనిపై కాలేజీ సిబ్బంది, ఇటు తల్లిదండ్రులు కూడా కన్నీళ్లుపెట్టుకుంటున్నారు. ఎగ్జామ్ లలో ఫెయిల్ అయినంతా మాత్రాన జీవితాన్ని మధ్యలోనే నూరెళ్ల జీవితానికి ముగింపు పలకడం ఎంతవరకు సమంజసమని అనేక మంది ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్మీడియెట్ పరీక్షల ఫలితాలు వెల్లడైన నేపథ్యంలో ఫెయిలైన ఏడుగురు విద్యార్థులు మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ముఖ్యంగా వీరిలో కొందరు ఫెయిల్ అవుతామని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. వీరిలో సిద్దిపేట జిల్లా మర్కక్ మండలం పతూరు గ్రామానికి చెందిన ఒకేషనల్ ఫస్టియర్ విద్యార్థిని శ్రీజ ఫెయిలైతే అందరి ముందు అవమానం ఎదుర్కోవాల్సి వస్తుందనే భయంతో మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి బలవన్మరణం పొందింది. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూర్‌కు చెందిన సాయితేజ గౌడ్ (17), హైదరాబాద్ అత్తాపూర్‌కు చెందిన హరిణి కూడా బలవన్మరణానికి పాల్పడింది. అదే విధంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్, మంచిర్యాల జిల్లా దొరగారిపల్లెకు చెందిన గట్టిక తేజస్విని, ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన వాగదాని వైశాలి సూసైడ్ చేసుకుని చనిపోయారు. ఇక మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన చిప్పా భార్గవి తన ఇంట్లో గదిలోకి వెళ్లి మరీ ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ప్రస్తుతం ఈఘటన తెలంగాణలో తీవ్ర విషాదాన్ని నింపేదిగా మారింది. ఎగ్జామ్ లలో పొరపాటున ఫెయిల్ అయితే మరోమారు రాసి పాస్ కావచ్చుకదా కానీ ఇలా అర్ధంతరంగా జీవితాలను ముగించుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని అనేక మంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇక మరోవైపు కొన్ని కాలేజీలు విద్యార్థులను చదువుపైన భయంకలిగేలా బోధనలను చేస్తు, ఎప్పుడుచూసిన ర్యాంకుల వెనుక పడుతు విద్యార్థులు బలవన్మరణాలకు ఉసిగొల్పే విధంగా కూడా చేస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు సున్నిత మనస్కులు. ఇలాంటి పరిస్థితులలో మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురౌతుంటారు. అంతేకాకుండా చదుకు అంటేనే ఒక భయంకలిగే విధంగా మారిపోతారు. చివరకు ఇలాంటి దారుణాలకు పాల్పడి తమ కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని మిగులుస్తున్నారు.



## యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్ర అనుమతుల సిఫారసుకు కేంద్రం నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

అనుమతులు జారీ చేసింది. అయితే అనుమతులకు విరుద్ధంగా పూర్తిగా స్వదేశీ బొగ్గు ఆధారంగా విద్యుదుత్పత్తి జరిపే టెక్నాలజీతో యాదాద్రి ప్లాంట్‌ను జెన్‌కో నిర్మిస్తోందని కొందరు చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. టెక్నాలజీ మారడంతో నీటి వినియోగం, బూడిద ఉత్పత్తి పెరుగుతుందని ఆరోపించారు. మారిన టెక్నాలజీకి అనుగుణంగా మళ్లీ పర్యా వరణ అనుమతులు పొందాల్సిందేనని 2022 సెప్టెంబర్ లో ఎన్జీటీ తీర్పు ఇవ్వగా, జెన్‌కోకు ఎదురుదెబ్బ తగిలింది. దీంతో యాదాద్రి ప్లాంట్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. మళ్లీ పర్యావరణ అనుమతులు పొందేందుకు జెన్‌కో విశ్వ ప్రయత్నాలు చేసింది. ఈ నెల 8న సమావేశమైన కేంద్ర పర్యావరణశాఖ నిపుణుల మదింపు కమిటీ ఎట్టకేలకు ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు జారీ చేయాలని సిఫారసు చేసింది.

**కృష్ణానదిని కలుషితం చేయమని హామీ**

కృష్ణానదిలో కలిసే తుంగపాడు వాగు యాదా ద్రి ప్లాంట్ మధ్య నుంచి వెళుతుందని, దీని ప్ర వాహానికి ఎలాంటి అడ్డంకులు ఉండరాదని, వాగులో కనీస ప్రవాహం ఉండేలా చర్యలు తీసు కోవాలని నిపుణుల కమిటీ జెన్‌కోకు సూచించింది. వాగు పరిరక్షణకు ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, వాగుకు ఇరువైపులా 100 మీటర్ల వరకు అటవీశాఖ ఆధ్వర్యంలో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది. తుంగపాడు వాగులో కనీస ప్రవాహం ఉండేలా ఎగువన ఉన్న పెద్దచెరువుల నుంచి నీటిని విడుదల చేస్తామని గతంలో నీటిపారుదల శాఖ సైతం హామీ ఇచ్చింది. తుంగపాడు వాగు, కృష్ణానది కలుషితం కాకుండా యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌ను జీరో లిక్విడ్ డిశ్చార్జి సిస్టమ్ ఆధారంగా డిజైన్ చేశామని, ఇందుకు యాష్ వాటర్ రికవరీ సిస్టమ్ ఏర్పాటు చేసినట్టు జెన్‌కో సైతం ఈ నెల 12న లేఖ ద్వారా హామీ ఇచ్చింది.పారిశ్రామిక వ్యర్థ జలాల శుద్ధికి ఆర్వో ఆధారిత ప్లాంట్‌తో పాటు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపింది. ఇలా శుద్ధి చేసిన జలాలను బూడిద, చెట్ల పెంపకం, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ అవసరాలకు వినియోగిస్తామని జెన్‌కో తెలిసింది. తుంగపాడు వాగులో ఎలాంటి వ్యర్థాలు వదలని స్పష్టం చేసింది.

**నిపుణుల కమిటీ షరతుల్లో కొన్ని**

- విద్యుత్ కేంద్రం ప్రహరీ లోపలిభాగంలో స్థానిక అటవీ జాతుల మొక్కలను మూడు వరుసల్లో నాటే కార్యక్రమాన్ని జూన్ 2024లోగా పూర్తి చేయాలి. తుంగపాడు వాగుకు రెండువైపులా 100 మీటర్ల వరకు వచ్చే రెండేళ్లలోగా చెట్ల పెంపకం పూర్తి చేయాలి. విద్యుత్ ప్లాంట్ ప్రహరీ చుట్టూ 2 కి.మీల వరకు దట్టంగా చెట్లు పెంచాలి. స్థానికంగా ఉన్న పాఠశాలల చుట్టూ 10 కి.మీల వరకు చెట్లు పెంచాలి.
- భూ నిర్వాసితులకు 2025 మార్చిలోగా పరిహార పంపిణీ పూర్తి చేయాలి. ప్రాజెక్టుతో నిర్వాసితులైన కుటుంబాలు, ప్రభావితమైన కుటుంబాల్లోని వ్యక్తులకు ఇచ్చిన హామీ మేర కు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించాలి.
- బూడిద కోసం భవిష్యత్‌లో అదనపు భూమి కేటాయింపు ఉండదు. సిమెంట్, ఇటుకల తయారీకి 100శాతం బూడిదను వినియోగించుకోవాలి. రవాణాలో బూడిద పరిసర ప్రాంతాల్లో పడి కలుషితం చేయకుండా క్లోజ్డ్ బల్కర్స్‌లోనే తరలించాలి.
- పర్యావరణ నిర్వహణ ప్రణాళిక (ఈఎంపీ)లో హామీ ఇచ్చిన మేరకు గడువులోగా రూ.5681.44 కోట్ల మూలధనం, రూ.430 కోట్ల రికరింగ్ నిధులతో పర్యావరణ ప్రణాళిక అమలు చేయాలి.
- ప్రాజెక్టుకు చుట్టూ 5 కి.మీల పరిధిలో నివసించే నాభాకు కనీసం రెండేళ్లకోసారి ఎపిడెమియోలాజికల్(అంటురోగాలు) స్టడీ నిర్వహించాలి. స్టడీలో తేలిన అంశాల ఆధారంగా వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.

**యూనిట్ల నిర్మాణ గడువూ పొడిగింపు**

తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ(జెన్‌కో) ఆధ్వర్యంలో 4000(5800) మెగావాట్ల సామర్థ్యంతో నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం- వీరప్పగూడెం గ్రామాల్లో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని ఐదు యూనిట్ల నిర్మాణం విషయంలో గడువు పొడిగించినట్టు జెన్‌కో కేంద్ర పర్యావరణ శాఖకు తెలిపింది.

యూనిట్ గడువు

యూనిట్- 1 15.10.2024

యూనిట్-2 15.10.2024

యూనిట్ -3 31.03.2025

యూనిట్-4 31.12.2024

యూనిట్-5 28.02.2025

## సివిల్ జడ్జిల భర్తీకి తెలంగాణ హైకోర్టు నోటిఫికేషన్ విడుదల

**150 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటన**

**మే 17న ఆన్ లైన్ దరఖాస్తులకు తుది గడువు**

హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): సివిల్ జడ్జి ఉద్యోగాల భర్తీకి తెలంగాణ హైకోర్టు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో భాగంగా మొత్తం 150 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ను హైకోర్టు విడుదల చేసింది. ఈ పోస్టులకు ఏప్రిల్ 18వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మే 17వ తేదీని తుది గడువుగా ప్రకటించారు. https://tshc.gov.in/getRecruitDetails వెబ్ సైట్ లోకి వెళ్లి అప్లికేషన్ ప్రాసెస్ ను పూర్తి చేసుకోవచ్చు.

**ముఖ్య వివరాలు :**

- సివిల్ జడ్జి మొత్తం ఖాళీలు – 150(ఇందులో కొన్ని డైరెక్ట్ రిక్రూట్ మెంట్, మరికొన్ని ట్రాన్స్ ఫర్ రిక్రూట్ మెంట్)
- అర్హతలు – గుర్తింపు పొందిన వర్సిటీ నుంచి లా డిగ్రీ పొంది ఉండాలి. తెలంగాణ జ్యుడీషియల్ రూల్స్ 2023 ప్రకారం నిర్దేశించిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. ఈ ఈ వివరాలను నోటిఫికేషన్ లో చూడొచ్చు.
- దరఖాస్తు విధానం – ఆన్ లైన్
- దరఖాస్తులు ప్రారంభం – ఏప్రిల్ 18, 2024.
- దరఖాస్తులకు చివరి తేదీ – మే 17, 2024.
- ఓసీ, బీసీ అభ్యర్థులు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.
- ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ. 500 చెల్లించాలి.
- హాల్ టికెట్లు – 08 జూన్ 2024.
- స్క్రీనింగ్ టెస్ట్(కంప్యూటర్ ఆధారిత పరీక్ష) – 16 జూన్ 2024.
- 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.
- సమయం – 2 గంటలు కేటాయిస్తారు.
- స్క్రీనింగ్ టెస్టులో అర్హత సాధిస్తే%ొ% మెయిన్స్ పరీక్షలకు ఎంపిక చేస్తారు. 1.10గా ఎంపిక ఉంటుంది.
- మెయిన్స్ పరీక్షల్లో మూడు పేపర్లు ఉంటాయి. సివిల్ లా, క్రిమినల్ లాతో పాటు ట్రాన్స్ లేషన్ విభాగం నుంచి ప్రశ్నలు ఉంటాయి.
- ప్రతి పేపర్ కు 100 మార్కులు కేటాయిస్తారు.
- ఇంగ్లీష్ లోనే పరీక్ష ఉంటుంది.
- చివరగా వైవా కూడా ఉంటుంది. ఇందుకు 1.3గా ఎంపిక ఉంటుంది.
- ఈ ఉద్యోగాలకు ఎంపికైతే నెల జీతం రూ. 77,840 – రూ. 1,36,520 వరకు ఉంటుంది.
- అధికారిక వెబ్ సైట్ – https://tshc.gov.in/getRecruitDetails

## రెండు తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. గురువారం చివరి రోజు కావడంతో నామినేషన్లు భారీగా వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు అధికారులు నామినేషన్లు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాలకు గాను దాదాపు 572 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిసింది. ఇవాళ చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. దీంతో ఆ అసెంబ్లీ ఉప ఎన్నికకు కూడా నామినేషన్ ప్రక్రియ నేటితో ముగిసింది. 38 నామినేషన్ల దాఖలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన, ఈనెల 29వ తేదీన ఉపసంహరణకు గడువు ఉందని అధికారులు వెల్లడించారు.

## పోలీసులపై సినీనటుడు బాబు మోహన్ అసంతృప్తి

**చివరి రోజు ఎంపీ ఎన్నికకు నామినేషన్ పత్రాల దాఖలు**

వరంగల్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి ప్రముఖ సినీనటుడు బాబు మోహన్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గురువారం నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడంతో వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆర్వో కార్యాలయానికి వెళ్లిన ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసే అంతకు ముందు ఆయన కారును కార్యాలయంలోపలికి అనుమతించలేదు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని చెప్పినా పోలీసులు వినిపించుకోలేదు. దీంతో ఆయన పోలీసులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఆయన వీల్ చైర్‌లో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. కాగా, బాబు మోహన్ ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి ప్రజాశాంతి పార్టీలో చేరారు. బాబు మోహన్‌తో పాటు వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ నుంచి కడియం కావ్య, బీఆర్ఎస్ నుంచి డాక్టర్ సుధీర్, బీజేపీ నుంచి ఆరూరి రమేష్ పోటీ చేస్తున్నారు. దీంతో వరంగల్ పార్లమెంట్ రాజకీయం రసవత్తరంగా మారింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**మే 2న జారీ కానున్న నోటిఫికేషన్**

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ మే 2వ తేదీన జారీ కానుంది. మే 2 నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ మే 13. ఈ ఉప ఎన్నికకు మే 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వరంగల్ %-% ఖమ్మం %-% నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఈ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఎవడి డప్పు వాడే కొట్టుకుంటే

గబ్బర్ సింగ్ సినిమాలో ఓ పాటకు ముందు ఎవడి డప్పు వాడు కొట్టండి అని హీరో అన్నట్టు నేడు వస్తున్న కొన్ని సర్వే సంస్థల తీరు అలాగే ఉంది. ఎగ్జిట్ పోల్ సర్వేలంటూ ఈ మధ్య పుట్టగొడుగుల్లా కొన్ని సంస్థలు పుట్టుకొస్తున్నాయి. లేనివి ఉన్నట్టు, ఉన్నవి లేనట్టు చెప్పడంలో ఘనాపాటీలు ఈ ఫేక్ సర్వే రాయుళ్లు. సాధారణంగా ఎన్నికల సమయంలో ఏ పార్టీ గెలవబోతోందనే ఉత్సాహం ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఆ ఉత్సాహాన్ని కొన్ని సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. ఓ సర్వే సంస్థ ఫలానా పార్టీకి ఇంత మెజారిటీ వస్తుంది అని చెబుతుంది. మరో సర్వే సంస్థ వేరే పార్టీకి ఈసారి అధికారం తథ్యం అంటుంది. ఇప్పుడు ఇదే ట్రెండ్ దేశమంతటా నడుస్తోంది. సరిగ్గా జనం నాడి పట్టుకుని చేసే సర్వే సంస్థలు వేళ్ల మీద లెక్కపెట్టేవిగా ఉంటే, ఫేక్ సర్వే రిపోర్టులు ఇచ్చే సంస్థలు కోకొల్లలుగా ఉంటున్నాయి. ఏ సర్వే ఎలాంటిది ఎవరికి ఫేవర్ అన్నది కూడా కాస్త రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి ఇట్టే అర్థం అయిపోతుంది.గత రెండు ఎన్నికల నుంచి మార్కెట్‌లో సదరు సర్వేశ్వరులు దిగిపోయారు. రాజకీయ వ్యాపారానికి మించి సరిపాటి ఏదీ లేదని భావించి ఎక్కడ ఎన్నికలు జరిగినా వచ్చి వాలిపోతున్నారు. వారు చేస్తున్న విధానం ఏమిటి? తీసుకుంటున్న శాంపిల్స్ ఏమిటి? అన్నది కూడా తెలియడం లేదు. కేవలం కాకి లెక్కలు చెబుతూ చిలక జోస్యం చెబుతూ ఏ రాజకీయ పార్టీ గూటికాడ ఆ పాట పాడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఫలితంగా సర్వేలను నమ్ముతున్న రాజకీయ పార్టీలు బొక్క బోర్లా పడుతున్నాయి. కొన్ని పార్టీలు అయితే విపరీతంగా నమ్మేసి అధికారం నుంచి కూడా దిగిపోయి దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యం ఉంది. నిజానికి సర్వే వ్యవస్థ అన్నది చాలా ఉపయుక్తమైనది. తప్పులు ఏదైనా జరిగితే సరిదిద్దుకునేందుకు వాడుకోవచ్చు. ప్రజల మూడ్ ఇలా ఉంది అంటే వాటిని సెట్ రైట్ చేసుకుంటూ వెళ్ళేందుకు ఇవి ఉపయోగపడతాయి. కానీ, సర్వేలనే తప్పు దోవ పట్టిస్తూ తమకు అనుకూలంగా చేయించుకుంటూ తమను తాము మభ్యపెట్టుకుంటూ జనాలనూ మభ్యపెడుతూ వదులుతున్న కొన్ని సర్వేల వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ అని అంటున్నారుఎవరితో బిజినెస్ రిలేషన్ ఉంటే వారికి అనుకూలంగా సర్వేలు చేసి ఇవ్వడం ఓ అలవాటుగా మారింది. దానివల్ల క్రెడిబిలిటీ ఆయా సంస్థలకే పోతోంది. మరి వాటికి కూడా సిద్ధపడి సర్వేలు చేస్తున్నారు అంటే దాని వెనుక ఒత్తిళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో కూడా అర్థం చేసుకోవాలని అంటున్నారు. సర్వేలు అంటే వెంటనే వచ్చే మాట ఫేక్ అని. జనాల మూడ్ ఏమిటో తెలియదు కానీ, భారీ నెంబర్లు వేసి ఫలానా పార్టీ గెలుస్తుంది అని వన్ సైడెడ్‌గా చెప్పేస్తున్న సర్వే రాయుళ్ళను అంతా చూస్తున్నారు. జాతీయ సంస్థలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. వారికి ఉన్న ప్రయోజనాలు ఏమిటో, ఎవరిని నెత్తిన పెట్టుకుని వస్తున్నారో, జనాల చేత ఎవరిని మోయించాలని చూస్తున్నారో, దాని వెనక వారికి ఉన్న ఇంట్రెస్ట్ ఏమిటి అన్నది అందరికీ తెలుసు. ఇలాంటి ఫేక్ సర్వేలను చూసిన జనాలు మాత్రం అసలు నమ్మడం మానేస్తున్నారు. కేవలం పలుకుబడి డబ్బులకు లొంగిపోయిన ప్రతిష్టాత్మకమైన జాతీయ సంస్థలు కూడా సర్వేలు ఇస్తున్నాయంటే దిగజారుడు పోకడలకు ఇది నిదర్శనం అని అంటున్నారు.నాలుగు నెలల క్రితం తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో వచ్చిన అనేక సర్వేలు తప్పని నిరూపించబడ్డాయి. ఇప్పుడు ఏపీలో వస్తున్న సర్వేల తీరుని కూడా జనాలు తమ తీర్పు ద్వారా ఎక్కడో పెడతారు అనే అంటున్నారు. మొత్తానికి సర్వేలకు కాలం చెల్లింది అనే అనుకుంటున్నారు మెజారిటీ జనాలు. దిగజారుడు తీరుతో ఇస్తున్న సర్వేలు వస్తున్న పోకడలు చూసిన విద్యావంతులు కానీ, టీవీలు చూస్తున్న వారు కానీ సోషల్ మీడియాలో చురుకుగా ఉండేవారు కానీ, అసలు నమ్మడం లేదు సరికదా వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. గ్రౌండ్ రియాల్టీస్ అన్నవి అక్కడ ఉన్న ఓటర్లకు తెలుస్తాయి. అలాగే, అభ్యర్థులకు ఎంతో కొంత నాడి అర్థం అవుతుంది. ఇక రాజకీయ పార్టీల అధినేతలు జనాల్లోకి వెళ్తున్నపుడు జనంలో వచ్చే స్పందన వల్ల కొంత అర్థం చేసుకోగలుగుతారు. కానీ వాటిని పక్కన పెట్టి ఎక్కడో కూర్చుని అంకెల గారడీతో ఇచ్చే సర్వేలను నమ్ముకుంటే మాత్రం నిండా మునగడం ఖాయమని అంటున్నారు.

# గురువుఋణం తీర్చుకునే యత్నం చేసిన శిష్యుడు

- ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం
- గుండెకు స్టంట్స్ వేయాలన్న డాక్టర్స్...
- గత వారంరోజులుగా హాస్పిటల్స్ చుట్టూ ప్రదక్షిణ
- చివరగా యశోద ఆసుపత్రిలో 2,50,000/
- ప్యాకేజి తో ట్రీట్మెంట్ కు సిద్ధం
- చివరి క్షణంలో శిష్యున్ని సంప్రదించిన గురువు
- ఒక్కరూపాయి చెల్లించకుండా ఆపరేషన్ సక్సెస్...




పెబ్బేరు, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): వనపర్తి ప్రాంతానికి చెందిన తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ప్రభాకర్ గౌడ్ కు గత పది రోజుల క్రితం తల తిరగడం, క్రిందపడిపోతున్న అనేటువంటి లక్షణాలతో వివిధ ఆసుపత్రుల చుట్టూ తిరగగా ప్రతి ఆసుపత్రిలో గుండెపోటు వచ్చే అవకాశం ఉంది త్వరగా ఆపరేషన్ చేయాలని దాదాపుగా రెండు నుండి రెండున్నర లక్షలు ఫీజు చెల్లించాలని దాదాపు గా నాలుగు ఆసుపత్రుల యాజమాన్యాలు తెలిపాయి. ఈ క్రమంలో ఎలాగో డబ్బులు కట్టవలసిందేగా అని మలక్ పేట్ యశోద ఆసుపత్రి లో ఆపరేషన్ చేయించుకునేందుకు సిద్ధపడి అడ్మిట్ అయ్యారు. అప్పుడు ఒక్కసారి మా తైక్వాండో స్టూడెంట్ మురహరికి విషయం తెలపండి అని తన కుటుంబ సభ్యులకు తెలపగా వారు విషయం తెలిపారు. ఆసుపత్రికి వెళ్లి చూడగా కండీషన్ సీరియస్ గా ఉంది అప్పటికే పది రోజులు కావటంతో కుటుంబ సభ్యులు డబ్బులు కట్టెందుకు సిద్దమైపోయారు. ఈ క్రమంలో తన గురువు కోసం అక్కడికి వచ్చిన ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడితే మొదట ఆరోగ్య శ్రీ లేదని అదని ఇదని కుంటి సాకులు తెలపటంతో విషయం గ్రహించి వెంటనే ఆసుపత్రి వర్గాల వారికి తనదైన రీతిలో కౌన్సిలింగ్ ఇచ్చి ఆరోగ్య శ్రీ ద్వారా ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ఉచితంగా వైద్యం అందించేలా చర్యలు తీసుకోవటంతో ఆకుటుంబంకు దాదాపు 2,50,000/- రూపాయలు మిగిలి పోయాయి. అవి కట్టేందుకు కుటుంబ సభ్యులు బంగారం అంతా తాకట్టు పెట్టేందుకు సిద్దమైపోవటం నిజంగా చాలా కలిచివేసిందని ఆరోగ్య శ్రీ పట్ల పూర్తి అవగాహన లేకపోవటం వల్ల చాలా కుటుంబాలు ఈ విదంగా నష్ట పోతున్నాయని, కావున కాస్త ఆలోచనతో సరియైన గైడెన్స్ తీసుకుంటే ఇటువంటి ఇబ్బందులనుండి అనేక కుటుంబాలు బయటపడే అవకాశం ఉందని కావున అవగాహనాతో ఆసుపత్రుల్లో అడ్మిట్ కావాలని ఆసుపత్రి వర్గాలు భయపెట్టే బెదిరింపులకు ఎవరు భయపడకుండా కాస్త వాస్తవిక కోణంలో ప్రయత్నం చేస్తే మా మాస్టర్ కు వెసులుబాటు కలిగినట్టుగానే మిగిలిన కుటుంబాలకు సైతం అవకాశం ఉంటుందని ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం తెలియజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ నా శిష్యులు ఇంత స్థాయిలో ఉండటం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

# చిత్త శుద్ధితో పరిపాలన చేయలేదు....

- కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఅర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయి
- ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా...
- రామన్నపేట కి వచ్చాక గుండె దైర్యం పెరిగింది
- రామన్నపేట రోడ్డు షో లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి
- చామాల కిరణ్ కుమార్ రెడ్డి
- ప్రతి గ్రామానికి సాగు నీరు అందించే బాధ్యత నాది: కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- రామన్నపేట నుండి అధిక మెజార్టీ వస్తుంది
- మండుటెండను లెక్క చేయక వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు కి కృషి చేస్తా
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు
- కందువాలు కప్పి సాధారణంగా ఆహ్వానం
- మద్దతు ప్రకటించిన సిపిఐ







భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): చిత్త శుద్ధితో పరిపాలన చేయక వ్యవస్థ ఆగం చేశారని, కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఅర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని అన్నారు. గురువారం నాడు ఇంద్రపాలనగరం, భోగారం, ఎల్లంకి, సిరిపురం, రామన్నపేట లో నిర్వహించిన రోడ్ షో లో మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నేతి విద్యాసాగర్ లు మాట్లాడారు. రోడ్ షో లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల ఉత్సాహం చూస్తే రామన్నపేట వచ్చాక గుండె దైర్యం పెరిగిందని, నాకు టికెట్ డిక్లేర్ అయిన 20 రోజుల నుండి నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపదుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా, మీ సేవకుడిగా ఉంటానని, కార్యకర్తలకు హామీ ఇచ్చారు. గతంలో ఉన్న బిఅర్ఎస్ పార్టీకి ఏ విషయంలో చిత్తశుద్ధి లేదు. రామన్నపేట భువనగిరి రోడ్డు విస్తరణ, వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలోనే పూర్తి చేసుకుందామని, ఇక్కడికి వచ్చిన జనం నీ చూస్తే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవినీతి పరమైన కెసిఆర్ పాలనలో బిజెపి ఏమీ చేయలేక పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వాళ్ళ అవినీతి చిట్టా బయటపెట్టిందనీ అన్నారు. హామీలు, 100 రోజుల పాలన మీద ఎంత నమ్మకం ఉన్నదో అర్థమైందని అన్నారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మాట నిలబెట్టుకుంటామని అన్నారు. అధిష్టానం నాకు టికెట్ ప్రకటన చేసిన తర్వాత నన్ను ప్రజల మధ్యకి తీసుకువచ్చి, గెలిపించే బాధ్యత ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి, వేముల వీరేశం లు తీసుకున్నారని అన్నారు. రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటుకు మేమంతా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కోట్ల రూపాయలు ఎక్కడో ఖర్చు చేసి ఆగం చేశారని, 500కోట్లు ఇచ్చుంటే దర్మరెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలు పూర్తి అయి ఇక్కడి ప్రాంతం సశ్యశ్యామలం అయ్యేటివనీ అన్నారు. ఎన్నికలు రాగానే ఏదో చేశామని, అది చేస్తాం, ఇది చేస్తాం అని వస్తున్నారు ప్రజలు మోసపోవద్దని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన జనం మిమ్మల్ని



చూస్తే గుండె నిండా ప్రేమ..గుండె తరుక్కుపోతుంది అని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ జెండా మూడోసారి ఎగరడం ఖాయమన్నారు. 2009 లో ఎంపీగా ఉన్నప్పుడు పిలాయిపల్లి కాల్వ ను ఏపి లింగోటం చెరువు వరకు చేశానని అన్నారు. అసెంబ్లి ఎన్నికల సమయంలో నా తమ్ముడు వేముల వీరేశం కి అయితే రాష్టంలోనే అత్యధిక మెజార్టీ అయితే ఇచ్చి ఎలా ఎమ్మెల్యే ను చేశారరో అదేవిధంగా తమ్ముడు కిరణ్ కుమార్ రెడ్డి ను కూడా అదే మెజార్టీ ఈ నియోజకవర్గం నుంచి ఇచ్చి పార్లమెంట్ కి పంపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించండి రామన్నపేట ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని హామీ ఇచ్చారు. మండలంలోని ప్రతి గ్రామానికి సాగు నీరు అందించే బాధ్యత నాది అని రాజ్ గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదొల్ల పార్టీ అని, ఎన్నికలు పూర్తి అయ్యాక రుణమాఫీ, రైతుబందు తప్పక ఇస్తామని తెలియజేశారు. ఎవరు ఎన్నో రకాల చెప్తున్నారు ఎవరు నమ్మొద్దు అభివృద్ధి చేసే బాధ్యత మాది అని హామీ ఇచ్చారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రామన్నపేట మండలం నుండి తప్పకుండా అధిక మెజార్టీ ఇస్తుందని, రాష్ట్రంలోనే భువనగిరి పార్లమెంట్ స్థానం అత్యధిక మెజార్టీ తో గెలువబోతుందని అన్నారు.

ఇంత మండే ఎండ కూడా లెక్కచేయకుండా వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చేసే బాధ్యత మాది అని అన్నారు. భువనగిరి లో సిపిఎం పోటీ చేస్తున్న కూడా సిపిఐ మాత్రం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతుందనీ ప్రకటించారు.

పలు గ్రామాల నుండి వివిధ పార్టీలకి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి, వేముల వీరేశం ల అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై తమ మద్దతు తెలుపుతున్నట్లు పార్టీ మండల కార్యదర్శి రామన్నపేట లో జరిగిన రోడ్ షో లో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు దైద రవీందర్, రామన్నపేట ఎంపీపీ పూస బాలమణి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్, ఎండీ అక్రమ్, జమీర్, జెల్లా వెంకటేశం, రేహన్, పృధ్వీరాజ్, వివిధ గ్రామాల ఎంపిటీసీ లు, తాజా మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ హోదా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# మలేరియా వ్యాధిని సమాజం నుండి నిర్మూలిద్దాం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య**



ములుగు, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని, ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం వారాంతపు సంతలో వైద్య సిబ్బందిచే మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరము ఏప్రిల్ 25వ తారీఖున ప్రపంచ మలేరియా దినం జరుపుకుంటామని తెలిపారు. మొట్టమొదటిగా ఇది 2008వ సంవత్సరమున ప్రారంభించడం జరిగిందని, మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని, నివారించవచ్చని, మలేరియా వ్యాధికి చికిత్స ఉ ందని తెలిపారు. సమాజం నుండి మలేరియా వ్యాధిని పారద్రోలాలని, దీనికి ప్రతి ఒక్కరు అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు అందరూ చేయూత అందించాలని తెలిపారు. మలేరియా వ్యాధి ప్లాస్మోడియం పరానజీవి వలన వస్తుందని తెలిపారు. ఈ సంవత్సరము మలేరియా దినోత్సవం యొక్క నినాదము మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేద్దాం. మలేరియా వ్యాధితో బాధపడుతున్న వారిలో

జ్వరం, చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం, తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం తీవ్రమైన చెమటలు పట్టి జ్వరం తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు దగ్గరలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి, రక్త పరీక్ష చేయించుకుంటే వ్యాధి నిర్ధారణ అవుతుందని తెలిపారు. దోమల నివారణకు ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, నిల్వ ఉన్న నీటిలో కిరసనాయిల్ లేదా వాడిన ఆయిల్ గాని చల్లాలని, మురుగునీరు ఎప్పుడూ పారే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిల్వలు అన్నింటినీ శుభ్రపరచి ఆరబెట్టి తిరిగి నింపుకోవాలని, ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉంచాలని, సెప్టిక్ ట్యాంకు గాలి గొట్టానికి మెష్ బిగించాలని, ఇంటి చుట్టూ పనికిరాని, పాతకూలర్లు, పాత టైర్లు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, వాడి పారేసే పాత్రలు, సీసాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. దోమలు కుట్టకుండా కిటికీలకు బయటి తలుపులకు, దోమలు రాకుండా మెష్ ఏర్పాటు చేసుకోవాలని,

సాయంత్రం చీకటి పడే ముందు, తలుపులు కిటికీలు మూసివేస్తే దోమలు ఇంట్లోకి రాకుండా ఉంటాయని, వ్యక్తిగత రక్షణకు దోమతెరలు కాయల్స్ వాడాలని, శరీరాన్ని పూర్తిగా కప్పించే దుస్తులు ధరించాలని, నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని తెలిపారు.

2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్యాధికారులు ప్రసాద్, రంజిత్ మరియు శ్రావణ్ మరియు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు,

జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు, సంపత్, భాస్కర్ హెల్త్ ఎడ్యుకేటర్లు, స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**పీఎం కిసాన్ ఈకేవైసిలో సమస్య ల లేకుండా చూడాలి**



ములుగు, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ క్షేత్రం లోని రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్ర తో కలిసి వ్యవసాయ రంగం పై వ్యవసాయ విస్తీర్ణ అధికారులతొ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులకు స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అందుబాటులో ఉండాలని వ్యవసాయంలో రైతులకు వచ్చే సమస్యలను పరిష్కరించాలని , సమస్య తీవ్రతను బట్టి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. వివిధ అంశాలలో రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. క్లస్టర్ ల వారిగా ఉండే వ్యవసాయ అధికారులు స్థానిక ఫర్టీలైజర్ దుకాణాలలో ఉండే స్టాక్ పై దృష్టి పెట్టాలని, షాప్ యజమానులు మందులు కొనుగోలు చేసిన తరువాత రైతులకు తప్పని సరిగా రశీదు ఇవ్వాలని తెలిపారు. పీఎం కిసాన్ ఈకెవైసిలో సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. రైతుల భూముల స్వర్వే నంబర్ ఆధారంగా పంటల వారిగా క్రాప్ బుకింగ్ చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారులను ఈపాస్ ఏఈఓ లాగిన్ ఏ విధంగా పని చేస్తుందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలోని దుబాసి చంద్రమౌళి ఫర్టిలైజర్ షాప్ ను సందర్శించారు. షాప్ లోని స్టాక్ వివరాలు, రశీదులు పర్శిలించారు. ఈపాస్ యంత్రాల పనితీరు, తదితర వివరాలను షాప్ యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడి కే.శ్రీపాల్, ఏటూరు నాగారం ఏడి యన్.శ్రీధర్, స్థానిక వ్యవసాయ అధికారి సంతోష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





చిట్యాల, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను రైస్ మిల్లర్స్ అద్యక్షుడు తేరటుపల్లి హనుమంతు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తేరటుపల్లి హనుమంతు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలు దాహార్తిని తీర్చేందుకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడము అభినందినీయమని, ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలి. మండుటెండలో వచ్చే పాదాచారులకు చలివేంద్ర ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆనంతరం ఈ యొక్క చలివేంద్రంను ఏర్పాటు చేసిన సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ను అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో బొబ్బని లవ కుమార్, గడగోజు ఏల్లాచారి, నందిపాటి హరిష్, నర్ర ఉపేందర్ రెడ్డి, ఎదుళ్ళ నర్సిరెడ్డి, అంజన పల్లి శివసాయి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ నల్లధనం కుటుంబానికి 15లక్షలు బిజెపి పచ్చి అబద్దాలు

**– ప్రజా హామీలు మరిచి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి**

**– ప్రజా సమస్యలు గాలికి గద్దెనెకాలన్న బిజెపిని ఓడించండి**

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ**

**– వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బర్**



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): విదేశీ బ్యాంకులో దాచుకున్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి కుటుంబానికి 15 లక్షలు నగదు జమ చేస్తామన్న బిజెపి హామీలన్నింటిని మరిచి మళ్ళీ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మత విద్వేశాలు రెచ్చగొడుతూ మళ్లీ మూడోసారి అధికారంలోకి రావాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి జబ్బర్ విమర్శించారు. వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలో గురువారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ప్రజా సమస్యలు గాలికొదిలి మతోన్మాదంతో గద్దెనెకాలన్న బిజెపిని ఓడించండి అన్ని కోరారు. దళితులు గిరిజనులు ఆదివాసుల మైనారిటీ రిజర్వేషన్లను రద్దు చేస్తామని తద్వారా కులమతల చిచ్చుపెట్టి ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నదని ద్యాయంబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి పార్లమెంట్ లో సిపిఎం ఒంటరిగా బరిలో నిలిచిందని మిగతా 16 అసెంబ్లీ స్థానాల్లో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ కు మద్దతు నిస్చినట్లు తెలిపారు. మాకు దేశంలో 400 సీట్లు ఇస్తే బిజెపి దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తామని నినాదంతో ప్రజల్లోకి వెళ్ళటం సిగ్గుమాలిన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, సిపిఎం జిల్లా నాయకులు బొబ్బిలి నిక్సన్, బి.వెంకటేష్, రమేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు బండలేమూర్ మాజీ సర్పంచ్ మంగా శ్రీనివాస్ ఆర్థిక సహాయం



మంచాల, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): మంచాల మండలం, బండలేముర్ గ్రామానికి చెందిన లొంగారి యాదయ్య ఆకస్మికంగా మరణించారు. స్థానికుల ద్వార విషయం తెలుసుకున్న తాజా మాజీ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబాని ఓదార్చారు. వారి యొక్క అంత్యక్రియల కోసం మంగా శ్రీనివాస్ రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ దాదాపుగా 9 సంవత్సరాల నుండి చనిపోయిన ప్రతి పేద కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తు వస్తున్నారు. అలాగే మరెన్నో కార్యక్రమాలు మాజీ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ పేద ప్రజల కోసం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బండలేమూర్ మాజీ ఉప సర్పంచ్ సంతోష సత్యం, కాంగ్రెస్ పార్టీ మాజీ డైరెక్టర్ లొంగారి మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వట్టి చిన్న పెద్దులు, కాంగ్రెస్ పార్టీ మాజీ విద్యా కమిటీ చైర్మన్ హనుమంతుల చిన్న కిష్టయ్య, లొంగారి నరసింహ, మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వికసించిన విద్యా కుసుమం

**– ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన సంజన**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం రోజు విడుదల చేసిన ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామానికి చెందిన బకున చంద్రకాంత్,సుకన్య కూతురు బకున సంజన రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 468 సాధించి చరిత్ర సృష్టించింది. ఈ సందర్భంగా సంజన మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతో, అధ్యాపకుల బోధనతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివి ఈ ఘనత సాధించానని రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు రావడం పట్ల చాలా సంతోషంగా ఉ ందన్నారు.ఈ సందర్భంగా మొదటి ర్యాంకు సాధించిన సంజనకు గ్రామ పెద్దలు, బందుమిత్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పశువైద్య దినోత్సవం

**– నేరేడుచర్ల మున్సిపాలిటీలోని పశువుల ఆసుపత్రి నందు నిర్వహణ**



నేరేడుచర్ల, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది ఇట్టి కార్యక్రమంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అనుబంధ రంగాలైన పశు పౌల్ట్రీ మత్స్య సంపద వీటి అభివృద్ధిలో పశువైద్యుల కృషి ఎంతో ఉందని తెలియజేశారు ఆది నుండి మానవుని జీవన ప్రమాణాలు మెరుగుపడడంలో వ్యవసాయం తర్వాత పశుపోషణ ప్రాధాన్యత సంతరించుకుందని కానీ రానురాను పరిస్థితులు భిన్నంగా మారాయని తిరిగిఅలాంటి రోజులు రావాలని కోరుకుంటూ పశుపక్షాదులకు జంతుజాల ఆరోగ్య పరిస్థితులకు ఇబ్బందులు తలెత్తకుండా వాటికి వైద్య సేవలు అందిస్తున్న పశు వైద్యులు మరియు సిబ్బంది సేవలు వెలకట్టలేనివని అన్నారు. నిజానికి భారతదేశానికి పల్లెటూర్లు పట్టుగొమ్మలని గ్రామాల్లో పశు సంపద పరిడవిల్లాలని తద్వారా రైతులకు దేశానికి ఆదాయం సమకూర్తుందని ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా పశువైద్యులను సముచిత రీతిలో సన్మానించడం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నేరేడుచర్ల డాక్టర్ ఎం శంకర్రావు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పశువులకు పెంపుడు జంతువులకు వీటి వ్యాధి నివారణలో మా నైపుణ్యాలను ఉపయోగించి అభివృద్ధి చేయడంలో మా కృషి ఎంతైనా ఉందని తెలియజేశారు. పెంచికల్ దిన్న వెటర్నరీ డాక్టర్ బానోతు రవి మాట్లాడుతూ పశుపోషణ తగ్గుతున్న ఈ కాలంలో రైతులందరూ బాధ్యతగా పశువులను ఎక్కువగా పెంపొందించాలని వారు కోరారు. పూర్వ అధ్యక్షులు సుంకర కాంత్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం తో పాటు పశు సంపదను అభివృద్ధి చేసి ప్రతి కుటుంబానికి ప్రత్యామ్నాయ వనరులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.శంకర్రావు, బి.రవి ఘనంగా సన్మానించి మెమొంటోళ్లను బహుకరించడమైనది అదేవిధంగా పశువుల హాస్పిటల్ లో సహాయ సిబ్బంది అయినా రమ్య మరియు ఇస్మాయిల్ లకు మెమొంటలతో బహూకరించారు.

ఈ ప్రపంచ పశువైద్య దినోత్సవ సందర్భంగా క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి, క్లబ్ సభ్యులు ఎస్కే యూసఫ్, చిత్రం విశ్వనాథ్, వల్లంశెట్ల రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇమడపాక భిక్షపతి- సత్తమ్మ జ్ఞాపకార్థం ఈదమ్మ గుడి నిర్మాణానికి విరాళం





**– రూ.51000/- కమిటీ సభ్యులకి అందజేత**

చిట్యాల, ఏప్రిల్ 25(తీన్మార్ తెలుగు): మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో వడ్డెరుల కులదైవం ఈదమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఆ గ్రామానికి చెందిన ఇమడపాక (బైండ్ల) భిక్షపతి- సత్తమ్మ జ్ఞాపకార్థం వారి కూతురు చెన్నపాక పద్మ అల్లుడు చెన్నపాక శ్రీనివాస్ గురువారం రూ. 51 వేలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకన్న, శిరస్సు రాములు, శిరస్సు ఇద్దయ్య, శిరస్సు హనుమయ్య, శిరస్సు అంజయ్య, వరికుప్పల ఎల్లయ్య, వరికుప్పల బుచ్చయ్య, బోదాసు శ్రీను, పల్లపు ప్రశాంత్, ఇరగదిండ్ల రాజు, నగేష్, మల్లేష్, మారయ్య, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటనని విజయవంతం చేయాలి

**– రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై ప్రచారం లో భాగంగా ఈరోజు సాయంత్రం 4:00 గంటల నుండి 7:00 గంటల వరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో ర్యాలీ, కార్నర్ మీటింగ్ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ యొక్క ర్యాలీ, మీటింగ్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ,ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా,బ్లాక్, మండల, మున్సిపల్, గ్రామ, మున్సిపల్ వార్డు నాయకులు అన్ని విభాగాల అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనివిజయవంతం చెయ్యాలి అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు





రామన్నపేట, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట లో ఏర్పాటు చేసిన సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదేశాల మేరకు తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ కొండా బుచ్చిబాబు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిదానపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారిలో

బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల మొగలయ్య, మాజీ మల్లన్న గుట్ట చైర్మన్ లు దయ్యాల బిక్షమయ్య, కొండ శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ నారపాక లక్ష్మణ్, మాజీ వార్డు మెంబర్లు నారపాక యాదయ్య, కడారి మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు కడారి బిక్షమయ్య,( పెద్దగొల్ల) చల్ల అశోక్ యాదవ్, దయ్యాల మల్లేశం, దయ్యాల లింగస్వామి, కొండ మల్లయ్య, కొండ లింగయ్య, రాపోలు రమేష్, నారపాక మల్లయ్య, నారపాక సురేష్, వర్కల స్వామి, బోసీకే ఆంజనేయులు, కొండ మల్లయ్య, ఆగు మల్లేశం, చల్ల శ్రీను, ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చల్ల భిక్షం యాదవ్, నాయకులు కోండ మలేశం గౌడ్, పబ్బతి ఆంజనేయులు, నారపాక అశోక్, కడారి వెంకటయ్య, వర్కల రవిందర్, చల్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో నాడు సిలిండర్ రూ.400 పెట్రోల్ రూ.70

**– ప్రజల కష్టాన్ని దోచుకుంటున్న మోడీ ప్రస్తుతం సిలిండర్ రూ.1100 పెట్రోలు రూ.110**

**– ముందో మాట వెనుకలో మూట పిరమైన మోడీ పరిపాలన**

**– బీజేపీ ని ఓడించే దమ్ము కాంగ్రెస్ కే ఉంది**

**– బిజెపి బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరు**

**– ప్రజలందరూ వంశీ చంద్ రెడ్డి ఆదరించి దీవించాలి**

**– గ్రామంలో జోరుగా ఇంటింటికి ప్రచారం**

**– మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల నాగన్న**





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ కాంగ్రెస్ హయాంలో నాడు సిలిండర్ రూ.400 పెట్రోల్ రు.70 తక్కువ ధరలో ఉండేదని, బిజెపి పార్టీ నేడు దేశంలోని ప్రజల కష్టాన్ని దోచుకుంటున్న మోడీ ప్రస్తుతం సిలిండర్ రూ.1100 పెట్రోలు రూ.110 దీనికి తోడు నిత్యవసర సరుకులు పప్పు, ఉప్పు,చింతపండు, బస్సు, రైలు అన్ని ధరలు భారీగా పెంచేసిందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల నాగన్న ఆరోపించారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం నెల్విడి మరియు లక్ష్మీపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చంద్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేయాలని గ్రామ నాయకులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఓటు వేయాలని సూచించారు. వంశీ చంద్ రెడ్డి ని నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ, కాంగ్రెస్ చెప్పిన అన్ని పథకాలు అమలు చేసుకుందాం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల

**– ఫలితాలలో విద్యార్థుల హవా**






ఆత్మకూరు, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో భాగంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోప్రథమ సంవత్సర బైపిసి విభాగంలో 431/440 మార్కులతో శ్రావణి మొదటి స్థానంలో, శైలజ 426/440, సంధ్యారాణి 420/440 మార్కులు సాధించి 97.3 %ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరమ్ లో అనుష 969/1000 మార్కుల తో ప్రథమ స్థానం, విజయ 959/1000,అక్షిత 954/1000, కల్యాణి 951/1000 మార్కులు సాధించారని అదేవిధంగా ద్వితీయ ఎంపిసి లో 968/1000 మార్కులతో ఎన్.ఇందు ప్రథమ స్థానం, 961/1000 సౌమ్యశ్రీ రెండవ స్థానం లో నిలిచారు. ఎంపిసి ప్రథమ సంవత్సరంలో శ్రుతి 439/470, 426/470 మార్కులు సాధించారని, ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సిబ్బందిని ప్రిన్సిపాల్ మాలతి అభినందించారు.

# మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

**– మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి**

**– జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో 400 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక**





ఆత్మకూరు, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండల కేంద్రంలో గురువారం రోజు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అవినీతి పాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి దేశ ప్రజలు కలలు కంటున్నా ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తామని సిడబ్ల్యూసి మెంబర్ మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అవినీతి పాలన అంతం అందించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నిరుద్యోగులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు దేశాన్ని అధోగతి పట్టించేందుకు మోడీ ప్రభుత్వం మరోసారి ప్రజల ముందుకు మాయమాటలతో 400 సీట్లు సాధించి రాజ్యాంగాన్ని మార్చాలని తపనతో రైతులను మోసం చేసేందుకు కళ్ళు సార కాంట్రాక్టర్లను తీసుకొస్తున్నారని ఆయన గుర్తుకు చేశారు.

అనంతరం బిజెపి పార్టీకి చెందిన 400 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా చల్లా వంశీ చందర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీ మక్తల్ నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి ఏపీ జితేందర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ ఎన్ఆర్ఐ పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంగాధర్ గౌడ్, సంఘం బండ గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో 50 మంది బిజెపిలో చేరిక



ఆత్మకూరు, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింతా మండలం చింతా రెడ్డి పల్లి గ్రామంలో గురువారం రోజు గ్రామ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్నగర్ బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింత రెడ్డి పల్లె గ్రామంలోని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల 50 మంది నాయకులను బిజెపి పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ 400 ఎంపీ సీటును కైవసం చేసుకుంటుందని మళ్లీ ప్రధాని నరేంద్ర మోడీ అవుతారని తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరచింత రూరల్ అధ్యక్షులు హరీష్, పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మీర్వరాజు, బురుజు భీమ్ రెడ్డి, రాకేశ్ శెట్టి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ ఏక్ గంటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా అడుగులు ఏ విధంగా వేయాలని అంశాలపై గ్రామ ముఖ్య నాయకులతో గురువారం రోజు సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా ప్రతి కార్యకర్త తమ బూత్ కమిటీలో ప్రచారాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశ నిర్దేశాలను తెలియజేశారు. అనంతరం గ్రామ పెద్దలతో గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలను తప్పకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి పగిడి నిఖిల్



నేరేడుచర్ల, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి అదేనుసారం మండల యూత్ కాంగ్రెస్ కమిటీన్ని మండల పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట్ రెడ్డి మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొరేపల్లి రవి ఆద్వర్యంలో ఎన్నుకున్నారు. మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పగిడి నిఖిల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా సిరికొండ హరీష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి బచ్చలకూరి ప్రకాష్ వార్డ్, సురేష్ రెడ్డి, కౌన్సిలర్ నాగయ్య, ముకుందాపురం కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు పోతురాజు అశోక్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

**– పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్**



రామన్నపేట, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్య మని భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం స్థానిక రామన్నపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిబద్దతో పనిచేస్తానని ఆశీర్వదించి హాక్కున చేర్చుకోవాలని కోరారు. దేశాభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యమవుతుందని ఆర్థిక వ్యవస్థను మెరుగు పర చిన్న ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ కారిడర్ తేవడంతోపాటుగా, రాచకొండను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ కాలంలో డాక్టరు డాక్టర్ వృత్తిని వదులుకొని ప్రజాక్షేత్రంలో అందరి సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేశానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మల్లేశం, తాడూరు శ్రీనివాస్, కనగంటి వెంకటాచారి, దోగిపర్తి సుభాష్, నకరికంటి మొగులయ్య, మల్లేశం, పల్లపు దుర్గయ్య, దావునూరి వెంకటేశం, కొమ్ము యాదయ్య, వనం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఓటు హక్కు ఉపయోగించుకోవాలి

**కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్రెడ్డి**



జవహర్ నగర్, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): సమాజంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్రెడ్డి అన్నారు. జవహర్నగర్ కార్పొరేషన్ తహశీల్దార్ మీటింగ్ హాల్లో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్రెడ్డి ఆధ్వర్యంలో బీఎల్వోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. బీఎల్వోలు ఇంటింటికి తిరుగుతూ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని, పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్మాహర్రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, బీఎల్వోలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కమాన్ ఏర్పాటును తొలగించాలి

యాచారం, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): నక్కర్త మేడిపల్లిలో హనుమాన్ గుడి దగ్గర ఒక వర్గానికి సంబంధించిన అక్రమ కమాన్ ఏర్పాటును తొలగించాలని గురువారం రోజు నక్కర్త మేడిపల్లి యవకులు యాచారం ఎంపిడిఓ, మేడిపల్లి గ్రామ సెక్రటరీ,గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి వేరు వేరుగా వినతి పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మట్లాడుతు నక్కర్త గ్రామ హనుమాన్ గుడి సమీపంలో కొందరు గ్రామానికి విరుద్ధంగా ఒక వర్గానికి చెందిన కమాన్ ఏర్పాటు చేసారని గత రెండు సంవత్సరాల క్రితం, సిందం కుటుంభం అనే పేరుతో కమాన్ ఏర్పాటు ను గ్రామంలో వ్యతిరేకంగా తీర్మానం చేయడం జరిగింది అన్నారు. మళ్ళీ సిందం వారి కమాన్ ఏర్పాటు చేస్తున్నారు. కావున ఆ కాలనీలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారు. కాబట్టి గొడవలు అయ్యే అవకాశం ఉంది అని కామన్ ను తొలగించి, వారి పై చర్యలు తీసుకోవాలి అని అధికారులకు వేరు వేరుగా వినతి పత్రాలు అంధజేసాము అన్నారు.






# ఆరోగ్య పరిస్థితి గురించి పరామర్శించిన డాక్టర్ జి.ఆదిత్య రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రఘు మా రెడ్డి, ఇటీవలే హైదరాబాదులో ప్రముఖ హాస్పిటల్ లో హెర్నియా సర్జరీ చేయించుకొని, సొంత గ్రామానికి వచ్చిన విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఏఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పరామర్శించి అతని ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అతనికి త్వరగా కోలుకోవాలని మనోధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, సీనియర్ నాయకులు గట్టు రమేష్, రాయి కంటి రాములు యాదవ్, తదితరులు పాలుగోన్నారు.



# ఈత సరదా విషాదం కాకూడదు

**- రక్షిత కే మూర్తి ఐపిఎస్**

**- తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల, చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదు వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఐపీఎస్ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమపిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# గాలికే కూలిపోతున్న వంతెనలు

వరంగల్, ఏప్రిల్ 25: రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని, రోడ్లు, వంతెనలు, చెక్ డ్యామ్‌లు నిర్మించామని చెప్పుకున్న బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఆ పార్టీ అధికారంలో ఉండగానే గతేడాది అక్టోబర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపయాయి. దీనిపై ఒకవైపు విచారణ జరుగుతోంది. తాజాగా అలాంటి నాసిరకమైన నిర్మాణ లోపమే తాజాగా మళ్లీ బయటపడింది.

పెద్దపల్లి ?జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సరిహద్దులోని ముత్తారం, టేకుమట్ల మండలాల మధ్య మానేరు నది పై నిర్మాణం చేస్తున్న వంతెన రాత్రి వీచిన గాలికి కుప్పకూలింది. పెద్దపల్లి జిల్లా ముత్తారం ? జయశంకర్ భూపాలపల్లి జిల్లా మధ్య 2016 లో హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టింది. అప్పటి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఈటల రాజేందర్, ఈ వంతెనకు శంకుస్థాపన చేశారు. 8 సంవత్సరాలు గడుస్తున్న వంతెన పనులు పూర్తి కాలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలను మూడేళ్లలో నిర్మించిన బీఆర్ఎస్‌సర్కార్ వంతెన పనులు మాత్రం కొనసా?. గిస్తూ వచ్చింది. ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఏళ్లుగా నిర్మిస్తున్న ఈ వంతెన నాణ్యత ఏపాటితో ఒక్క గాలికి తేలిపోయింది. సోమవార రాత్రి వీచిన గాలికి వంతెనలో మూడు పిల్లర్లపై ఉన్న గార్డర్‌లు కిందపడిపోయాయి.

దీంతో నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోవడంతో వంతెన కుప్పకూలిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నాసిరకంగా, నాణ్యత లేకుండా నిర్మించిన వంతెన నిర్మాణ పూర్తయి ఉంటే.. దానిపై వాహనాలు వెళ్తున్నప్పుడు కూలిపోతే తీవ్ర ప్రాణ నష్టం జరిగేదని రెండు జిల్లాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస ఘటనలతో బీఆర్ఎస్ హయాంతో చేపట్టిన నిర్మాణాల నాణ్యతను పరిశీలించాలని కోరుతున్నారు.

వంతెన గార్డర్లు అర్ధరాత్రి కూలిపోవడం, ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరుగలేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మి ల్లపల్లి? పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వంతెన గ్యాడర్లు (బెడ్లు) సోమవారం రాత్రి వీచిన గాలికి (ఓడేడు పరిధిలో) కూలిపోయాయి. శకలాలు తాత్కాలిక రోడ్డుపై పడ్డగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గత జూలై నెలలో వరదలకు టేకుమట్ల రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్యలోని చలివాగు పై నిర్మించిన వంతెన వరదకు కొట్టుకుపోవడం.. ఇప్పుడు గాలికి వంతెన కూలడం మండలంలో చర్చనీయాంశం అవుతుంది.

# కొడుకుల మదిలో తల్లి...మరువలేని ప్రేమానురాగం

**- తల్లి పెరిక లింగమ్మ 7వ వర్ధంతి**

**- జ్ఞాపకార్థంగా చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ లో పండ్ల పంపిణి**

**- చేసిన కుమారులు పెరికె అశోక్, పెరికె మధు**

నల్లగొండ, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): కొడుకుల మదిలో తల్లి ప్రేమ ఉన్నత స్థాయిలో నిలబడింది. నల్లగొండ మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన పెరికె లింగమ్మ గత ఏడు సంవత్సరాల క్రితం మరణించారు. అయినా గడిచిపోయిన గతం గుర్తు తెచ్చుకుని మరణించిన రోజు వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం కుమారులు సేవ కార్యక్రమాలు చేస్తున్నారు.

అలానే ఈ సంవత్సరం 7వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ మున్సిపాలిటీ పానగల దగ్గర ఉన్న చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ లో లింగమ్మ ఇద్దరు కుమారులు పెరికె అశోక్, పెరికె మధు లు కలిసి వారందరికీ పండ్ల పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తన తల్లి సామాజిక సేవలో ముందుండాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని చెప్పేవారని, ఆ మాటలు స్ఫూర్తిగా తీసుకుని ప్రతి సంవత్సరం సేవ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, దినేష్, కిరణ్, రాజేష్, రాజు, సూర్య, తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటిన రఘునాథ్ పల్లి బాలికల గురుకుల విద్యార్థులు







**ఆనందం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ డా.టి. గురుబ్రహ్మం**

రఘునాథ్ పల్లి, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రఘునాథ్పల్లి మహాత్మాజ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరున్నా మారులు సాధించినట్లు ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ ప్రిన్సిపాల్ డా.టి. గురుబ్రహ్మం ఓ ప్రకటనలో తెలియజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనవరిచిన విద్యార్థుల వివరాలు వారు వెల్లడించారు. అందులో పీ.జాహ్నవి ఎంపీసీ 449/470, బీ. ఐశ్వర్య ఎంపీసీ 449/470, ఎ అనుష్క ఎంపీసీ 449/470 గా తెలియచేశారు. ఈ సందర్భంగా వారు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో విద్యార్థులను మరింత మెరుగుపరిచి తీర్చి దిద్దుతామని తెలిపారు.

# బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పర్యటన విజయవంతం చేయండి

**- యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్**

యాచారం, ఏప్రిల్ 25(తీన్మార్ న్యూస్): బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పర్యటన విజయవంతం చేయాలని యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీంధర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా యాచారం మండలానికి ప్రచారం, పర్యటన గురించి బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ రానున్నారని అన్నారు. ఇట్టి ప్రచారం ఉదయం 10 గంటలకు మొండి గౌరెల్లి గ్రామం లో ప్రారంభం అయ్యి నల్లవెల్లి, మాల్, తక్కళ్లపల్లి, మేడిపల్లి నందివనపర్తి, చింతుళ్ళ, చౌదరిపల్లి గ్రామాల నుండి సాగి యాచారం లో ముగుస్తుంది అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజి ప్రజాప్రతినిధులు, బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల బాద్యులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులతో కూడిన కమిటీ పాల్గొని విజయవంతం చేయాలనీ ఒక ప్రకటనలో కోరారు.



# కనిపించని సినీతారలు...!

హైదరాబాద్: కాలజ్ఞానం ఏం చెప్పిందో తెలియదుగానీ ... దేశ రాజకీయాల్లో సినీరంగంనుంచి వచ్చిన చాలామంది రాజకీయాల్ని ప్రభావితం చేశారు. ఉన్నత పదువులు చేపట్టారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లో రాజకీయాల్లో వారు తమ ఉనికిని చాటుకుంటూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఉన్న సమయంలో సినీ తారల సందడి చాలా ఎక్కువగానే కనిపించింది. రాష్ట్రం విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాలుగా ఏర్పడిన తర్వాత ఈ సందడి చాలా వరకు తగ్గిపోయింది. మరీ ముఖ్యంగా తెలంగాణలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఎలక్షన్ టైంలో సినిమావాళ్ల క్యాంపైన్ స్పెషల్ ఎట్రాక్షన్ గా ఉంటుంది. అయితే ఈ మధ్యన ఆ ఊపు తగ్గింది. మొన్న తెలంగాణా ఎలక్షన్స్ లో సినిమావాళ్ల ప్రచారాలు కనపడలేదు. సౌతిండియాలో సినిమా నటులు రాజకీయాల్లో ట్రెండ్ క్రియేట్ చేశారు. ఎంజీఆర్, ఎన్టీఆర్ వంటివారు రాజకీయాలకు కొత్త భాష్యాన్నే తెచ్చారు. తర్వాతి నుంచి ఎలక్షన్ టైమ్ లో సినిమావాళ్లు చేసే క్యాంపైన్ స్పెషల్ ఎట్రాక్షన్ గా ఉంటూ వస్తోంది. పర్టిక్యులర్ గా తెలంగాణలో ఈ మధ్యన ఆ ఊపు తగ్గింది. మొన్న జరిగిన తెలంగాణా ఎలక్షన్స్ లో సినిమావాళ్ల ప్రచారాలు కనపడలేదు. ఏ పార్టీకి సపోర్ట్ చేస్తే ఏం జరుగుతుందో అనే భయం వారిని వెంటాడింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత విజయశాంతి, బాబూ మోహన్ మాత్రమే సినీ రంగం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అలాగే గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో అయితే ఒక్క బాబూ మోహన్ మాత్రమే పోటీ చేశారు. ఇక మొన్న జరిగిన తెలంగాణా ఎన్నికల్లో సినిమావాళ్లు ఎక్కువ మందే వస్తారని ఊహాగానాలు మీడియాలో వచ్చాయి. నిర్మాతలు దిల్ రాజు, రామ్ తాళ్లూరి, దర్శకుడు శంకర్, సినీ నటులు నితిన్, జీవిత, కత్తి కార్తీక తదితరులు కూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని అన్నారు. దిల్ రాజు అధికార బీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగే అవకాశాలున్నాయని తెగ ప్రచారం జరిగింది. ఎలక్షన్ టైమ్ లో పూర్తిగా సైలెంట్ అయిపోయారు. విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కూడా మొదటి నుంచి బీఆర్ఎస్ కు సన్నిహితంగా ఉంటూ వచ్చారు. గతంలో ఆయన హైదరాబాద్ నగరంలోని ఒక స్థానం నుంచి పోటీ చేయడానికి ఇంట్రస్ట్ చూపినా అదీ ఎందుకనో ముందుకు వెళ్లలేదు. ఈసారి కూడా ఆయన ఎలక్షన్ టైమ్ లో చిన్న ట్వీట్ కూడా చేయలేదు. మూడు ప్రదాన పార్టీల మధ్య హోరాహోరీగా జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో విజయశాంతి ఊసే కనబడటంలేదు, గొంతు వినబడటంలేదు. బీజేపీ మీద అసంతృప్తితో ఈమధ్యనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫైర్ బ్రాండ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హస్తంపార్టీలో చేరిన రెండుమూడురోజులు వార్తల్లో వ్యక్తిగా నిలిచారు కాని తర్వాత మాయమైపోయారు. ఆమె పార్టీలోనే ఉన్నారా అనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల తరపున పార్టీ అధినేతలు, పెద్దలు ఉధృతంగా బహిరంగసభలు, రోడ్డుషోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగుల్లో పాల్గొంటున్నారు. మరి తనకు స్టార్ డమ్ ఉందని భావిస్తున్న విజయశాంతి మాత్రం ఇప్పటివరకు ఒక్కరంటే ఒక్క అభ్యర్థి తరపున ఎక్కడా ప్రచారంలో పాల్గొనలేదు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ తరపున సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన నాయకురాలు, సహజనటి జయసుధ ఊహించని విధంగా బీజేపీలోకి వచ్చారు. మాయమయ్యారు. ఆమెనెవరూ కాషాయ పార్టీలో పట్టించుకున్నట్లు లేదు. ఇలా తెలంగాణ రాజకీయాల్లో తారల తళుకు బెళుకులు మాయమయ్యాయి హైదరాబాద్ నడిబొడ్డున నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో జన సముద్రం మధ్య ఎన్టీ రామారావు టీడీపీ ని ప్రారంభించి.. దేశ రాజకీయాల్లోనే పెను ప్రభంజనం సృష్టించారు. ఆ తర్వాత ఆ స్థాయిలో సినీ తారలెవరూ ఇటు తెలంగాణ, అటు ఆంధ్రాలోనూ రాజకీయంగా ప్రభావం చూపలేదు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. అయితే ఆయన పార్టీ 18 స్థానాలకు పరిమితం అయింది. స్వయంగా చిరంజీవి రెండు చోట్ల పోటీ చేసి ఒకచోట మాత్రమే గెలిచారు. తర్వాత పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. తెలంగాణ నుంచి పురుడు పోసుకున్న టీడీపీ రాష్ట్రంలో కనుమరుగైన స్థాయికి చేరుకుంది. 2014లో బాబు మోహన్ ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గం నుంచి గెలిచినప్పటికీ.. 2018లో ఓటమిపాలయ్యారు. 2023 ఎన్నికలో బీజేపీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ నేత దామోదర రాజనరసింహ చేతిలో ఓడిపోయారు. 2009లో వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో నటి 'జయసుధ' సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ టిక్కెట్‌పై పోటీ చేసి శాసనసభకు ఎన్నికయ్యారు. అదే సమయంలో జయప్రద ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి సమాజ్‌వాదీ పార్టీ టిక్కెట్‌పై ఎన్నికయ్యారు. ఏపీ ఎలక్షన్స్ లో జనసేన అధ్యక్ష్యుడు పవన్ కళ్యాణ్ పోటీకి దిగుతూండటంతో చాలా మంది సినిమా వాళ్లు ఆయనకు సపోర్ట్ గా ప్రచారంలోకి వస్తున్నారు. మరో ప్రక్క తెలుగుదేశం పార్టీ తరపున స్టార్ హీరో బాలకృష్ణ రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సినిమా వాళ్లు అంటే ప్రధానంగా రోజా, పోసాని కృష్ణ మురళి మాత్రమే కనపడతారు. సినీ నటుడు 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ రకరకాల వాదాలు, వివాదాలతో జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. దాంతో సామాన్యులే మన పార్టీ స్టార్ క్యాంపెయినర్లు అంటోంది ఆ పార్టీ

# సాగర్ నుంచి నీటి తరలింపు

**తెలంగాణ అభ్యంతరం**

నల్గొండ, ఏప్రిల్ 25: నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ నుంచి నాలుగు టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోవడంపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. కృష్ణా బోర్డుకు సమాచారం ఇవ్వకుండా తరలించడాన్ని తెలంగాణ ఆక్షేపించింది. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా..

కృష్ణా బోర్డు చైర్మన్ శివ్‌నందన్ కుమార్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఇది ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. టెయిల్‌పాండ్ గేట్లు ఎఎత్తి దిగువన ఉన్న పులిచింతలకు ఈ రాష్ట్రం నీటిని విడుదల చేసుకుందని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. సాగర్ నుంచి ఆ రాష్ట్ర కోటా కింద విడుదల చేస్తున్న నీటి వాటా 5.5 టీఎంసీల్లో.. ఈ నాలుగు టీఎంసీల నీటిని మినహాయించాలని ఆయన కోరారు. దీనిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ నుంచి పరిమితికి మించి ఏపీ నీటిని తరలిస్తున్నట్టు తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏపీ తాగునీటి అవసరాలు కోసం బోర్డు చేసిన కేటాయింపులను మించి తరలిస్తోందని వెల్లడించారు. కృష్ణా బేసిన్ అవతలి అవసరాలకు నీటిని మళ్లిస్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బోర్డు చైర్మన్ శివనందన్ స్పందిస్తూ..

తెలంగాణ కూడా కేటాయింపులు కన్నా అధికంగానే వినియోగించిందన్నారు. ఇటీవల రెండు టీఎంసీల జలాలను సాగర్ నుంచి తీసుకుందని ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం. తెలంగాణ ఫర్యాదుపై కృష్ణా బోర్డు కూడా స్పందించింది. దీనిపై సోమారం సాయంత్రం కృష్ణా బోర్డు ఏపీకి లేఖ రాసింది. టెయిల్ పాండ్‌లో నిల్వ ఉంచిన నీటిని ఏపీ తరలించుకకోవడం సరైన చర్య కాదని ఆ లేఖలో పేర్కొన్నట్టు చెబుతున్నారు.

బడ్జెట్ కేటాయింపులపై చర్చించేందుకు కృష్ణా బోర్డు ఉన్నతాధికారులు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైకోర్టులో కేసుల విచారణ ఉన్న నేపథ్యంలో ఈ సమావేశానికి తెలంగాణ హాజరుకాలేదు.

# నాగర్ కర్నూలు నీదా...నాదా...?

మహబూబ్ నగర్, ఏప్రిల్ 25: తెలంగాణలో జరగనున్న లోక్‌సభ స్థానాల్లో నాగర్ కర్నూల్ ఒకటి. ప్రతి ఎన్నికలోనూ ఇక్కడి ఓటర్లు విలక్షణ తీర్పునిస్తారనే పేరుంది. ఈ ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానంలో గద్వాల, అలంపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఆలంపూర్, అచ్చంపేట ఎస్సీ రిజర్వ్‌డ్ కాగా.. మిగిలిన నియోజకవర్గాలు జనరల్. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ 7 స్థానాల్లో గద్వాల, ఆలంపూర్ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నాగర్‌కర్నూల్ స్థానంలో 17.32 లక్షల ఓటర్లున్నారు. వీరిలో సుమారు 20% ఎస్సీ ఓటర్లుండగా, ఎస్టీ ఓటర్ల సంఖ్య దాదాపు 1.6 లక్షలు. ఇక్కడ 3.75 లక్షల వరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లున్నాయి. మొత్తం ఓటర్లలో 88 శాతం మంది గ్రామీణ ప్రాంతాల వారే. ఈసారి నాగర్ కర్నూల్ స్థానంలో త్రిముఖ పోరు జరుగుతుండగా, ఈ పోరులో కాంగ్రెస్, బీజేపీలు ముందున్నాయి. కాంగ్రెస్ నుంచి పార్టీ సీనియర్ నేత డా. మల్లు రవి, బీజేపీ నుంచి మాజీమంత్రి, సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత్‌ప్రసాద్, బరిలో ఉన్నారు. బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య కుదిరిన ఎన్నికల పొత్తులో భాగంగా ఈసారి ఈ సీటు బీఎస్పీకి దక్కగా, ఇక్కడి నుంచి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారు. 1998లో ఇక్కడ కాంగ్రెస్ తరపున డా. మల్లు రవి గెలిచారు. 1999, 2004లో టీడీపీ తరపున మందా జగన్నాథం, 2009లో ఆయనే కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. 2014 ఎన్నికల్లో ఈ సీటు నుంచి పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి నంది ఎల్లయ్య ఎంపీ అయ్యారు. 2019లో బీఆర్ఎస్ అభ్యర్థి పోతుగంటి రాములు విక్టరీ కొట్టారు. అనాదిగా ఈ నియోజక వర్గం కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. దీంతో ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా దీనిని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఆరాటపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సీటు పరిధిలో లక్షకు పైగా మెజారిటీ సాధించటం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, 6 పథకాల ప్రభావం, కొత్తగా వస్తు?న్న ఉద్యోగాల నోటిఫికేషన్ల వల్ల తమ గెలుపు నల్లేరుపై నడకే అని ఆపార్టీ లీడర్లు అంటున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం వంగూరు మండలం కొండారెడ్డి పల్లి కావడం, కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ గ్రామస్థాయిలో మంచి పట్టు ఉ ఒడటం తమకు మంచి మెజారిటీని తెచ్చి పెట్టనున్నాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. మరోవైపు ఈ సీటును ఎలాగైనా కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బంగారు లక్ష్మణ్ కుమార్తె శృతి సుమారు 1.30 లక్షల ఓట్లు సాధించారు. కానీ, ఆమెను పక్కనబెట్టిన పార్టీ అధిష్ఠానం బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములు కుమారుడైన భరత్ ప్రసాద్‌ను బరిలో దించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ ఆ పార్టీ ఓటర్ల మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ నాగర్ కర్నూలులో ఏర్పాటైన బహిరంగ సభలో పాల్గొని కొంత జోష్ తెచ్చే యత్నం చేశారు.

వివాదరహితుడిగా, సౌమ్యుడిగా పేరున్న సీనియర్ నేత రాములుకున్న పరిచయాలు, అయోధ్య అంశం, మోదీ చరిష్మా తనకు కలసి వస్తాయని బీజేపీ అంచనా వేసుకుంటోంది. తాము అధికారంలోకి వస్తే పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టుకు అండగా నిలుస్తామని, శ్రీశైలానికి నల్లమల అభయారణ్యం నుంచి ఎలివేటెడ్కారిడార్, గద్వాల ? రాయచూర్ వయా మాచర్ల రైల్వే లైన్ నిర్మాణం, హార్టికల్చర్ వర్సిటీ వంటివి అమలు చేస్తామని ఆ పార్టీ ప్రజలకు హామీ ఇస్తోంది. బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఈ సీటులో ఈసారి బీఎస్పీ అభ్యర్థి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బరిలో నిలిచారు. అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రవీణ్కుమార్, కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రచారాస్త్రాలుగా మార్చుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల వేళ కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసిన ఈ నేతను ఓటర్లు ఏమేరకు రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. తనకు బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ ఓట్లు దక్కుతాయని ఆయన నమ్ముతున్నారు.

# శిశు సంరక్షణ సెలవులు మహిళలకు రాజ్యాంగ హక్కు సుప్రీంకోర్టు స్పష్టీకరణ

జగిత్యాల: మహిళా ఉద్యోగుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని టీ బీసీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఉద్యోగుల సమాచారం కోసం తెలిపారు. శిశు సంరక్షణ సెలవు మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుగా పేర్కొందన్నారు. అంగ వైకల్యం గల పిల్లల సంరక్షణ లో ఉన్న తల్లికి శిశు సంరక్షణ సెలవు నిరాకరించడాన్ని తీవ్రమైన సమస్యగా పరిగణించింది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగినికి జన్మత జన్యుపరమైన లోపాలు ఉన్న కుమారుడు జన్మించాడు. దాంతో పుట్టినప్పటినుంచే పలు ఆపరేషన్లు చేయాల్సివచ్చింది. ఇందుకోసం ఆమె సెలవులన్నీ వాడేసింది. సెంట్రలసివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ఆ మహిళా ఉద్యోగికి శిశు సంరక్షణ సెలవులు ఇవ్వాల్సి ఉండగా సంబంధించిన అధికారులు నిరాకరించారు. దాంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి. వై. చంద్రచూడ్ ,జస్టిస్ జే. బి. పార్టీవాలాల ధర్మాసనం విచారణ జరిపారు. ఇలాంటి సందర్భాల్లో సీ సీ ఎల్ ఏ లు ఇవ్వక పోవడమేమిటని ప్రశ్నించింది. సెలవులు నిరాకరిస్తే ఆమె ఉద్యోగాన్ని విడిచిపెట్టాల్సిన పరిస్థితి వస్తుందని,అలాంటప్పుడు మరిన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. దీనిపై విధాన పరమైన నిర్ణయం తీసుకోవడానికి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మహిళా శిశు సంక్షేమ కార్యదర్శి,సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శులు సభ్యులుగా ఉండాలని సూచిస్తూ జులై 31 లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసిందని హరి ఆశోక్ కుమార్ మహిళా ఉద్యోగుల సమాచారం కోసం కేసు వివరాలను తెలిపారు.

# గులాబీలో వర్గ విభేధాలు...




వరంగల్, ఏప్రిల్ 25 : మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టు ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీలో నుంచి కీలక నాయకులు బయటికి వెళ్లిపోతూ బలహీనంగా మారుతున్న సందర్భంలో ఉన్న నాయకుల మధ్య వర్గవిభేదాలు రాజుకుంటున్నాయి. మహబూబాబాద్‌లో సభా వేదిక మీద బీఆర్ఎస్‌లో నెలకొన్న విభేదాలు బయటపడ్డాయి. మహబూబాబాద్ నుంచి బీఆర్ఎస్ టికెట్ పై మాలోత్ కవిత పోటీ చేస్తున్నారు. ఆమె సిట్టింగ్ ఎంపీ. మంగళవారం ఆమె నామినేషన్ వేశారు. అనంతరం, నిర్వహించిన ఓ కార్యక్రమంలో పార్టీ నాయకుల మధ్య విభేదాలు వేదిక మీద బయటపడ్డాయి. మాలోత్ కవిత ఈ ఘర్షణను సద్దుమణిగించే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్సీ రవీందర్ రావు వర్గీయులు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ల మధ్య చిచ్చు రగిలింది. వేదిక మీది నుంచే శంకర్ నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో ఉండి మరో పార్టీకి సేవ చేయడం మంచిది కాదని మాట్లాడారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దారని కామెంట్ చేశారు. అలాంటివి పునరావృతం కావొద్దని అన్నారు. అలాంటి వారిపై పార్టీ హైకమాండ్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం రేగింది. ఎమ్మెల్సీ రవీందర్ కూడా మైక్ తీసుకుని మాట్లాడారు. దీంతో ఎమ్మెల్సీ రవీందర్ రావు శంకర్ నాయక్‌ను ఉద్దేశించి.. పరిహాసంగా ఉన్నదా? వేదిక మీద ఏం మాట్లాడుతున్నావ్? అని అన్నట్టు తెలిసింది. ఇంతలోనే మాలోత్ కవిత శంకర నాయక్ దగ్గరి నుంచి మైక్ తీసుకుని జై తెలంగాణ అనే నినాదాలు ఇచ్చారు. మళ్లీ మైక్ తీసుకున్న శంకర్ నాయక్ తన మైక్ తీసుకుని ఎందుకు మాట్లాడనివ్వడం లేదని ప్రశ్నించారు. 'చూసుకుందామంటే చూసుకుందాం' అని అన్నారు. ఇక్కడ ఎవరూ భయపడటం లేదని వివరించారు. దీంతో వేదికపై ఉన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇతర సీనియర్ నాయకులు వారికి సర్దిచెప్పారు. అసలే బీఆర్ఎస్ బలహీనపడు తున్నది. సీనియర్లు జంప్ అవుతుండటం, కాంగ్రెస్, బీజేపీ దూకుడు అనూహ్యంగా పెరగడం ప్రధానంగా కారు పార్టీకి ఇబ్బంది గా మారింది. లోక్ సభ ఎన్నికల్లో విజయంతో అసెంబ్లీ ఓటమితో కలిగిన నైతిక బలహీనతను సరిచేయాలని అనుకుంటున్నది. కానీ, పార్టీలోని అంతర్గత విభేదాలు కూడా రచ్చకెక్కుతున్నాయి. మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్‌డ్ ఎంపీ స్థానం నుంచి మూడు పార్టీల నుంచీ సీనియర్ నాయకులే బరిలో ఉన్నారు. ముగ్గురికీ ఎంపీగా బాధ్యతలు చేపట్టిన అనుభవం ఉన్నది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీగా మాలోత్ కవిత 2019లో తొలిసారి లోక్ సభలో అడుగుపెట్టారు. అంతకు ముందు బీఆర్ఎస్ టికెట్ పైనే గెలిచి అజ్మీరా సీతారాం నాయక్ పార్లమెంటుకు వెళ్లారు. ఇప్పుడు సీతారాం నాయక్ బీజేపీ టికెట్ పై మహబూబాబాద్ నుంచి బరిలో ఉన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ పోటీ చేస్తున్నారు. బలరాం నాయక్ కూడా పార్టీ బలంగా ఉన్నప్పుడు గెలవడమే కాదు.. కేంద్రంలో మంత్రి పదవి కూడా చేపట్టారు. ఈ సారి రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి కలిసివస్తున్న నైతికంగా ధైర్యం, కార్యకర్తల ఉత్సాహం బలరాం నాయక్‌కు ఉపయోగపడవచ్చు .మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలుండగా.. అందులో భద్రాచలం మినహా ఆరు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా ఆ తర్వాత బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మొత్తం అసెంబ్లీ సెగ్మెంట్‌లుకాంగ్రెస్ చేతిలోనే ఉండటం బలరాం నాయక్‌కు కలిసి రానుంది. లోక్ సభ ఎన్నికల్లోనూ బలరాం నాయక్‌కు మంచిఓట్లే వచ్చాయి. గెలిచిన మాలోత్ కవితకు 4.62 లక్షల ఓట్లు పడగా.. బలరాం నాయక్‌కు 3.15 లక్షల ఓట్లు పడ్డాయి. ఆయన రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఈ సారిబలరాం నాయక్ గెలిచి తీరుతారని హస్తం వర్గాలు చెబుతు న్నాయి.

# ఓటు వేయడం మన బాధ్యత

## – స్వీప్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ లకు ఓటరు అవగాహన

జగిత్యాల: ఓటు వేయడం మనందరి బాధ్యత అని...అర్హత గల ప్రతి ఒక్కరూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు మున్సిపల్ 6వ వార్డులో బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ సహకారంతో ట్రాన్స్ జెండర్ లతో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ అధికారిణి వాణిశ్రీ, స్వీప్ అధికారులు ఎస్సీ కార్పొరేషన్ ఈ. డి. కె. లక్ష్మినారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి చిత్రు, స్వీప్ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ తో పాటు అంగన్ వాడి ఉద్యోగులు, బిఎల్వోలు, ఉమెన్ ఎంపవర్ మెంట్ ఉద్యోగులు, జిల్లా ఎన్నికల ఐకాన్, ట్రాన్స్ జెండర్ నిహారిక, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఒక ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ..మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సివిజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లను ను వినియోగించుకోవచ్చని అన్నారు. కాగా, అంతకుముందు సమావేశం లో ట్రాన్స్ జెండర్లు తమ జీవనోపాధి, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా అధికారయంత్రాంగం దృష్టి పెట్టి పరిష్కరించి, తమకు ఉపాధి కల్పించాలని కోరారు.

# కస్టడీకి సతీష్

విజయవాడ, ఏప్రిల్ 24: సీఎం జగన్ పై రాయి దాడి కేసులో నిందితుడ్ని మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. సీఎం జగన్ పై రాయి దాడి కేసులో నిందితుడు సతీష్ ను 3 రోజుల పాటు కస్టడీ కి అనుమతి ఇచ్చింది కోర్టు. వారం రోజులు కస్టడీ కి ఇవ్వాలని కోరారు పోలీసులు. జగన్ పై రాయి దాడి కేసులో ఏ 1 గా ఉన్నాడు సతీష్. ప్రస్తుతం విజయవాడ సబ్ జైలు లో రిమాండ్ ఖైదీ గా ఉన్నాడు . అడ్వకేట్ సమక్షంలో పోలీస్ విచారణ జరగాలని వెల్లడించింది కోర్టు. ఇక గురువారం ఉదయం 10 గంటల నుంచి కస్టడీ కి తీసుకోనున్నారు పోలీసులు. సీసీ ఫుటేజీలు, వీడియోగ్రాఫ్ సేకరించి పరిశీలించాం. ఏప్రిల్ 17న విశ్వసనీయ సమాచారం అందింది. విజయవాడ సింగ్ నగర్ వడ్డెర కాలనీకి చెందిన వేముల సతీశ్‌ను అరెస్టు చేశాం.

మధ్యవర్తుల సమక్షంలో అతడి సెల్‌ఫోన్, బట్టలు స్వాధీనం చేసుకున్నాం. ఏ-1 (మైనర్)ను ఏ-2 ప్రేరేపించాడు. సీఎంను హతమార్చడానికి పదునైన కాంక్రీట్ రాయిని విసిరాడు. జనం మధ్యలోనే ఉండి రాయిని విసిరి.. నడుస్తూనే సత్తీశ్ వెళ్లిపోయాడు. కుట్రతో ముందస్తు ఒప్పందం ప్రకారం గురి పెట్టి మరీ జగన్ తలపైకి బలంగా రాయిని విసిరారు. అదృష్టవశాత్తూ సీఎం గాయంతో బయట పడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావు కంటికి కూడా బలంగా దెబ్బ తగిలింది. అన్ని సాక్ష్యాలు, ఆధారాలు సేకరించిన తర్వాతే ఏ-1గా దుర్గారావును ఖరారు చేశారు. ఏ 1 ఎవరో పోలీసులు చెప్పలేదు. వేముల దర్గారావు అనే టీడీపీ కార్యకర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నాలుగు రోజుల పాటు ప్రశ్నించినా ఏ ఆధారాలు దొరకపోవడంతో వదిలి పెట్టారు. బొండా ఉమను ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఆయనను అరెస్టు చేసేందుకు ఓ సారి ఆయన ఆఫీసును చుట్టుముట్టారు కూడా. తర్వాత వెనక్కి తగ్గారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అసలు రాయి తగిలిందో లేదో కూడా తెలియదని అయినా పెద్ద కుట్రలా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ నేతల్ని ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు.

# కాంగ్రెస్ లో శ్యాం పిట్రోడ ప్రకంపనలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: లోక్‌సభ ఎన్నికలకు రెండో దశ ఓటింగ్‌కు ముందు ఆస్తి పంపిణీపై రాజకీయ గందరగోళం మధ్య, వారసత్వ పన్నుపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిట్రోడా చేసిన ప్రకటనపై రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఆయన ప్రకటనపై భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టగా, శామ్ పిట్రోడా ప్రకటనకు కాంగ్రెస్ దూరంగా ఉంది. అమెరికాలో, వారసత్వపు పన్ను చట్టం ఉంది. ఎవరైనా 100 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను కలిగి ఉంటే, అతను చనిపోయినప్పుడు అతని పిల్లలకు 45% మాత్రమే బదిలీ అవుతాయి. ప్రభుత్వం మిగిలిన 55% తీసుకుంటుంది. ఇది ఆసక్తికరమైన చట్టమని సామ్ పిట్రోడా పేర్కొన్నారు.

మీరు సంపదను సృష్టించారు, మీ సంపదను ప్రజలకు వదిలివేయాలి, మొత్తం కాదు, సగం, ఇది సముచితమని భావిస్తున్నానని, దానిని పేదలకు పంచుతామని శామ్ పిట్రోడా చెప్పారు. భారతదేశంలో ఆ పరిస్థితి లేదని, ఒకరి సంపద రూ. 10 బిలియన్లు, అతను చనిపోతే, అతని పిల్లలకు రూ. 10 బిలియన్లు చెందుతుందని, ప్రజలకు ఏమీ లభించదు. కాబట్టి దీనిపై దేశవ్యాప్తంగా ప్రజలు చర్చించుకోవాల్సిన అవసరముందన్నారు శామ్ పిట్రోడా. సంపద పునర్విభజనపై కొత్త విధానాలు తీసుకురావల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. సంపద కేవలం ధనవంతుల ప్రయోజనాల కోసం మాత్రమే కాదన్నారు. తాను చేసిన ప్రకటనను సామ్ పిట్రోడా సోషల్ మీడియా వేదికగా సమర్థించుకున్నారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో రాశారు. "వాస్తవాలను మాత్రమే ప్రస్తావించానని, వాటి గురించి ప్రజలు చర్చించుకోవాల్సిన అంశాలని చెప్పాను. దీనికి కాంగ్రెస్‌తో సహా ఏ పార్టీ విధానానికి సంబంధం లేదు.

55% తీసేస్తామని ఎవరు చెప్పలేదన్నారు. భారతదేశంలో ఇలాంటివి జరగాలని ఎవరు చెప్పారు? బీజేపీ ఎందుకు భయపడుతున్నాయి? అంటూ శామ్ పిట్రోడా ప్రశ్నించారు. శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రమాదకర ఉద్దేశాలు ఒకదాని తర్వాత ఒకటిగా తెరపైకి వస్తున్నాయన్నారు. మధ్యతరగతి ప్రజలపై మరిన్ని పన్నులు విధించాలని రాజకుటుంబానికి చెందిన యువరాజు సలహాదారు కొంతకాలం క్రితం చెప్పారు. ఇప్పుడు ఈ వ్యక్తులు మరో అడుగు ముందుకేశారు.

ఇప్పుడు వారసత్వపు పన్ను విధిస్తామని, తల్లిదండ్రుల నుంచి వచ్చే వారసత్వంపై కూడా పన్ను విధిస్తామని కాంగ్రెస్ చెబుతోందని విమర్శించారు. శామ్ పిట్రోడా ప్రకటనపై బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందించారు. 'భారత్‌ను నాశనం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. ఇప్పుడు, శామ్ పిట్రోడా సంపదను పునఃపంపిణీ చేయడానికి 50% వారసత్వపు పన్నును సమర్థించారు.

అంటే మన కష్టార్జితం, మనం సృష్టించిన వాటిలో 50% తీసివేయాలి. ఇది కాకుండా మనం చెల్లించే పన్ను కూడా కాంగ్రెస్ గెలిస్తే పెరుగుతుందంటూ ధ్వజమెత్తారు మాలవీయ. ఇదే అంశంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కుటుంబ సలహాదారులు రహస్యాన్ని వెల్లడిస్తున్నారు. వారి ఉద్దేశ్యం వ్యవస్థీకృత దోపిడీ, కష్టపడి సంపాదించిన డబ్బును చట్టబద్ధంగా దోచుకోవడమే." అన్నారు హిమంత బిస్వా. శామ్ పిట్రోడా ప్రకటనపై వ్యాఖ్యానించడానికి నిరాకరించిన కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్, "సామ్ పిట్రోడా సహా ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి గురువు, స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శకుడు శామ్ పిట్రోడా. భారతదేశ అభివృద్ధికి ఆయన అసంఖ్యాకమైన, శాశ్వతమైన కృషి చేశారు. అతను ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు. పిట్రోడా తాను బలంగా భావించే సమస్యలపై బహిరంగంగా తన అభిప్రాయాలను వ్యక్తపరుస్తాడు.

ఖచ్చితంగా, ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తి తన వ్యక్తిగత అభిప్రాయాలను చర్చించడానికి, వ్యక్తీకరించడానికి, చర్చించడానికి స్వేచ్ఛ ఉంది. పిట్రోడా అభిప్రాయాలు ఎల్లప్పుడూ భారత జాతీయ కాంగ్రెస్ స్థితిని ప్రతిబింబిస్తాయని దీని అర్థం కాదన్నారు జైరాం రమేష్.

ప్రస్తుతం తన వ్యాఖ్యలను రాజకీయం చేయడం సరికాదన్నారు. ఎన్నికల ప్రచారం నుండి దృష్టిని మరల్చడానికి ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు.

# 'శబరి'లో సెటిల్డ్ పెర్ఫార్మన్స్ చేశా... డిఫరెంట్ యాక్షన్, నేచురల్ ఫైట్ సీక్వెన్సులు ప్రేక్షకులకు థ్రిల్ ఇస్తాయి - వరలక్ష్మీ శరత్ కుమార్ ఇంటర్వ్యూ




వెర్సటైల్ యాక్టర్ వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'శబరి' మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానున్న సందర్భంగా వరలక్ష్మీ శరత్ కుమార్ తెలుగు మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...

'శబరి' ప్రయాణం ఎలా, ఎప్పుడు మొదలైంది?

'క్రాక్'కు సంతకం చేయడానికి ముందు 'శబరి' కథ విన్నా. నాకు బాగా నచ్చింది. కథపై నమ్మకంతో ఈ సినిమా చేస్తానని చెప్పాను. అయితే, షూటింగ్ చాలా రోజుల తర్వాత స్టార్ట్ చేశా. టిపికల్ రెగ్యులర్ నెగిటివ్ షేడ్ రోల్ కాకుండా కొత్త పాత్ర చేశా. ఆర్టిస్టుగా నేను ఈ పాత్ర చేయగలనని దర్శక నిర్మాతలు నమ్మారు. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేయడానికి వాళ్లు ముందుకు వచ్చారు. అందుకు వాళ్లను మెచ్చుకోవాలి. ఖర్చు విషయంలో నిర్మాత రాజీ పడకుండా సినిమా తీశారు. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది.

దర్శక నిర్మాతలు కొత్తవాళ్లు... ఈ సినిమా చేయడం రిస్క్ అనిపించలేదా?

లైఫే రిస్క్ అండీ. హిట్టూ ఫ్లాపులను ఎవరూ జడ్జ్ చేయలేరు. 'హనుమాన్' చిన్న సినిమా అనుకున్నారు. పెద్ద హిట్ అయ్యింది. 'నాంది', 'కోట బొమ్మాళీ పీఎస్' సినిమాలు అంత మంచి విజయాలు సాధిస్తాయని ఊహించలేదు. మేం ఒక డిఫరెంట్ సినిమా చేశాం. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది.

కొత్త నిర్మాతలు ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు కొన్ని భయాలు ఉంటాయి. నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మీకు ఎలాంటి నమ్మకాన్ని కలిగించారు?

'శబరి' ప్రెస్‌మీట్ చూస్తే అందరూ నిర్మాత గురించి మాట్లాడారు. ఎందుకంటే... ఆయన జెన్యూన్ పర్సన్. ఎవరినీ చీట్ చేసే మెంటాలిటీ లేదు. అడగక ముందు పేమెంట్ వస్తుంది. బడ్జెట్ దాటినా మధ్యలో వదలకుండా సినిమా పూర్తి చేశారు.

గణేష్ వెంకట్రామన్ సినిమాలో మీకు అపోజిట్ క్యారెక్టర్ చేశారా? మీ మధ్య యాక్షన్ సీన్లు ఉన్నాయా?

సినిమాలో చూడండి. స్క్రీన్ ప్లే డ్రివెన్ సినిమా 'శబరి'. ప్రేక్షకులకు కొత్త థ్రిల్ ఇస్తుంది. డిఫరెంట్ యాక్షన్ ఉంటుంది. నేచురల్ ఫైట్ సీక్వెన్సులు ఉంటాయి.

యాంగ్రీ విమెన్ రోల్స్, హీరోతో ప్యారలల్ రోల్స్ చేస్తున్నారు. ఈ సమయంలో తల్లి పాత్ర అంటే ఎలా ఫీలయ్యారు?

నా తొలి సినిమా 'పోడా పోడి'లో మదర్ రోల్ చేశా. 'పందెం కోడి 2'లో చేశా. నేను ఓ యాక్టర్. నచ్చిన క్యారెక్టర్ వచ్చినప్పుడు చేస్తాను. ఇమేజ్ వంటివి పట్టించుకోను. సినిమాలో ప్రేక్షకులకు ఏం చూపిస్తే అది యాక్సెప్ట్ చేస్తారు. కంటెంట్ బావుంటే ప్రేక్షకులు సినిమా చూస్తారు.

'శబరి' సినిమాలో మీ రోల్ ఏమిటి? ఛాలెంజింగ్ అనిపించిన మూమెంట్?

యాంగ్రీ యంగ్ లేడీ కాదు. ఓ సాధారణ అమ్మాయి. భర్తతో సమస్యల కారణంగా, అతని నుంచి వేరుపడి కుమార్తెను ఒంటరిగా పెంచుతుంది. ఆమెకు ఏమైంది? అనేది కథ. సెటిల్డ్ పెర్ఫార్మన్స్ చేసే అవకాశం లభించింది.

లౌడ్ మూమెంట్స్ ఉండవు. కుమార్తెను కాపాడుకునేటప్పుడు తల్లికి వచ్చే కోపం వేరు, సాధారణంగా వచ్చే కోపం వేరు. డిఫరెంట్ యాంగర్ చూపించే అవకాశం వచ్చింది. మదర్ అండ్ డాటర్ కనెక్షన్ మూవీలో హైలైట్ అవుతుంది. కూతుర్ని కాపాడుకోవడం కోసం తల్లి ఏం చేసిందనేది కథ.

మెయిన్ లీడ్ చేసేటప్పుడు ప్రెజర్ ఏమైనా ఉంటుందా?

హిట్టూ ఫ్లాపులు నా చేతుల్లో లేవు. ప్రేక్షకులు నన్ను ఆదరిస్తున్నారు. వాళ్లకు మంచి సినిమాలు ఇవ్వాలనే ప్రెజర్ ఉంది. ప్రేక్షకులు నచ్చే విధమైన నటన ఇవ్వాలనే ప్రెజర్ ఉంది. థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకుడు ఆమె పెర్ఫార్మన్స్ బాలేదని అనుకోకూడదు.

నిర్మాతకు మరో సినిమా చేస్తానని మాటిచ్చారట!

చేస్తాను. మంచి కథతో వస్తే తప్పకుండా చేస్తా.

మీ సినిమాల గురించి కాబోయే భర్త నికోలయ్ ఏం చెబుతారు?

బాలేదంటే బాలేదని చెబుతారు. బావుందంటే బావుందని చెబుతారు. ఆయనకు బాలేదని చెప్పే అవకాశం లేదు (నవ్వులు). ఇప్పటి వరకు బావుందని చెప్పారు.

పెళ్లి ఎప్పుడు?

ఈ ఏడాది ఉంటుంది.

నెక్స్ట్ సినిమాలు?

'కూర్మ నాయకి' సినిమా విడుదలకు సిద్ధమైంది. తమిళంలో ధనుష్ గారి సినిమాతో పాటు మరో సినిమా చేస్తున్నా. కన్నడలో సుదీప్ గారి 'మ్యాక్స్' చేశా. మరో రెండు మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. కన్ఫర్మ్ అయ్యాక ఆ వివరాలు చెబుతా.

## క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ "సత్యభామ" సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'కళ్లారా..' రేపు రిలీజ్




'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న "సత్యభామ" సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ బిగిన్ అయ్యాయి. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'కళ్లారా..'ను రేపు రిలీజ్ చేయబోతున్నారు. రేపు మధ్యాహ్నం 3.06 నిమిషాలకు ఈ పాటను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'కళ్లారా..' పాటను క్వీన్ ఆఫ్ మెలొడీ శ్రేయా ఘోషల్ పాడారు. ఈ పాట కాజల్, నవీన్ చంద్ర లవ్ మేకింగ్ సాంగ్ గా ఉండబోతోంది. "సత్యభామ" సినిమాలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటిస్తోంది. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు.

"సత్యభామ" చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. "సత్యభామ" సినిమా మే 17వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది.

నటీనటులు - కాజల్ అగర్వాల్, ప్రకాష్ రాజ్, నవీన్ చంద్ర, తదితరులు

# రుణమాఫీ మంటలు

హైదరాబాద్, ఏప్రిల్ 25 : తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు నెలల్లో 5 గ్యారంటీలను అమలు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. కొడంగల్ లో ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నారు. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరారు. సేవాలాల్ సాక్షిగా పంద్రాగస్టు లోగా రూ.2లక్షలు రుణమాఫీ చేస్తాం..

రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తావా అని హరీష్ మాట్లాడుతుండని మండిపడ్?రు పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే నీ పార్టీని రద్దు చేసుకుంటావా? ఈ సవాల్ కు హరీష్ సిద్ధమా..? అని ప్రశ్నించారు. నేను మాట ఇస్తే ఎలా ఉంటుందో పోయి మీ మామను అడుగు అని సవాల్ చేశారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఎందుకు ఓడించాలో ప్రజల వద్ద వంద కారణాలు ఉన్నాయి. రైతు రుణమాఫీపై మాట తప్పినందుకు, రైతు భరోసాపై మాట తప్పినందుకు, రూ.500 బోనస్‌పై మాట తప్పినందుకు, ఆసరా పెన్షన్లపై మాట తప్పినందుకు, మహిళలకు రూ.2,500 సాయం అందించనందుకు, కల్యాణలక్ష్మి ద్వారా తులం బంగారం ఇస్తామని మాట తప్పినందుకు, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు..

కాంగ్రెస్‌ను ఓడించాలి. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఎందుకు చేయలేదు? 'పంద్రాగస్టులోపు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తవా? రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా?' అని సీఎం రేవంత్‌కు మాజీమంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. రైతుబంధు ఇవ్వని రేవంత్‌రెడ్డి.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తారా? అని ఎద్దేవా చేశారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయటం తగదని సీఎంకు హితవు పలికారు. ఆగస్టు 15న రుణమాఫీ చేస్తానని ఎవరి చెవుల్లో పువ్వులు పెడతావని ప్రశ్నించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తానని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు.

బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు.

## మే 25న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ అవుతోన్న ఆశిష్, వైష్ణవి చైతన్య, దిల్‌రాజు ప్రొడక్షన్స్ న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'లవ్ మీ- ఇఫ్ యు డేర్'




టాలెంటెడ్ యాక్టర్స్ ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. 'ఇఫ్ యు డేర్'

అనేది ఉప శీర్షిక. ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా మే 25న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా మే 25న రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు.రానున్న వేసవిలో వెన్నులో వణుకు పుట్టించేలా ఓ ఆత్మ ప్రేమకథతో బ్లాక్ బస్టర్ సాధిస్తామని దర్శక, నిర్మాతలు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో వేగాన్ని పెంచుతున్నారు.

ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి స్టార్ సినిమాటోగ్రాఫర్ పి.సి.శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించగా, అవినాష్ కొల్ల ఆర్ట్, ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి సంగీతాన్ని అందించారు.

# ఓటీటీలోకి వచ్చేసిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మంకీ మ్యాన్'



'స్లమ్‌డాగ్ మిలియనీర్' సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు దేవ్ పటేల్. ఈ సినిమా అనంతరం వరుసగా హాలీవుడ్ సినిమాలతో దూసుకుపోతున్నాడు.

అయితే దేవ్ పటేల్ స్వీయ దర్శకత్వంలో వచ్చిన హాలీవుడ్ యాక్షన్ ఎంటర్ టైనర్ మంకీ మ్యాన్. ఈ సినిమాలో తెలుగమ్మాయి శోభిత ధూళిపాళ కథానాయికగా నటించింది. హనుమంతుడి స్ఫూర్తితో వచ్చిన ఈ చిత్రం మార్చి 11న విడుదలై సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా సెన్సార్ ఇబ్బందుల వల్ల భారత్‌లో విడుదల కాకపోవడం విశేషం. ఇక ఈ సినిమా ఓటీటీకి ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ అందిస్తూ తాజాగా ఓటీటీలోకి వచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదికలు అమెజాన్ ప్రైమ్, యాపిల్ టీవీలలో ఈ సినిమా ప్రస్తుతం రెంటల్ విధానంలో అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. యాతనా అనే ఫిక్షనల్ సిటీలో ఈ కథ జరుగుతుంది.

ఈ ప్రాంతంలో ఉండే ఒక యువకుడు (దేవ్ పటేల్) రాత్రిపూట కోతి మాస్క్ వేసుకుని రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటూ ఉంటాడు. అయితే అతడు ఎవరు అనేది ఎవరికి తెలియదు. అయితే ఈ క్రమంలోనే పోలీస్ ఆఫీసర్ దగ్గర హత్యాచారానికి గురవుతున్న ఓ అమ్మాయిని అతడు కాపాడుతాడు. దీంతో హీరోకి పోలీస్ ఆఫీసర్‌కి వైరం ఏర్పడుతుంది. అయితే ఆ హీరోకి పోలీస్ ఆఫీసర్‌కి గతంలో ఉన్న సంబంధమేంటి? చివరకు ఏమైందనేదే స్టోరీ.

## నర్సాపురం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థిగా బి.ఆర్.కె.నాయుడు

నరసాపురం లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గా కోనసీమ ముద్దుబిడ్డ కొర్లపాటి బ్రహ్మానందరావు నాయుడు ను సోనియాగాంధీ ఎంపిక చేశారు.

ఎ.ఐ.సి.సి లో గత మూడన్నర దశాబ్ధాలుగా వివిధ హోదాల్లో ఆయన పని చేసారు. అమలాపురం పట్టణానికి చెందిన బిఆర్ కె నాయుడు వృక్ష శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసి ఎం.ఫిల్ చేసారు. ఎఐసిసి ఎకనామిక్ అడ్వైజరీ విభాగం కో ఆర్డినేటర్ గా పని చేసారు. కేంద్ర పెట్రోలియం, ఓఎన్జీసీ శాఖామంత్రి బ్రహ్మదత్ ను అమలాపురం తీసుకుని వచ్చి కోనసీమ లో ఓ.ఎన్.జి.సి. కార్యక్రమాలను విస్తృతం చేసారు.ా

ఇండియన్ టుబాకో డెవలప్ మెంట్ కౌన్సిల్ చైర్మన్ గానూ, ఇండియన్ ఫార్మ్ఫు చైర్మన్ గానూ, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ గానూ పని చేసారు

రెండు రాష్ట్రాలకు పి.సి.సి. ఎన్నికల అధికారి గా పని చేసారు. అప్పటి ఎంపీ.కుసుమ కృష్ణ మూర్తితో నాటి ఎఐసిసి అధ్యక్షులు రాజీవ్ గాంధీ ను కోనసీమ తీసుకుని వచ్చి రెండు రోజులు పాటు పర్యటింప చేసారు.

గత మూడున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పని చేసారు. దేశ రాజకీయాల్లో మంచి అవగాహన ఉన్న నాయుడు తొలి సారిగా లోక్ సభ ఎన్నికల్లో కాపులు అధికశాతం ఉన్న నరసాపురం లోక్ సభ నుంచి పోటీ చేయడంతో నరసాపురం లో పోటీ మంచి రసవత్తరంగా మారనుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**